అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని నర్సింగ్ తాండ గ్రామ పంచాయతీలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన దేపల్లి యాదమ్మ(40) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయన్ని బీఆర్ఎస్ యూవనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి, అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి మొగిలి మహిపాల్, వార్డ్ సభ్యులు లక్ష్మయ్య, చెన్నయ్య, యాదయ్య, జంగయ్య, గణేష్, నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవతరం తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం 3 సెప్టెంబర్ 2023 www.navatelangana.com

రాష్ట్రంలో 40 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 40 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట నియోజకవర్గం, కోయిలకొండ మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఉన్నటు వంటి 19043 స్పష్టమైన ఖాళీల తో పాటు ఉపాధ్యాయులకు వివిధ క్యాడర్లలో పదోన్నతులు కలిపిస్తే ఏర్పడే ఖాళీలు , గతంలో ప్రాథమిక పాఠశాలల హెడ్ మాస్టర్ల పోస్టులను 10000, ముఖ్యమంత్రి, భాష పండితులు, పీటీలు, ఘాజీట్టెడ్ హెడ్ మాస్టర్‌ల పోస్టు అన్నింటిని కనుక భర్తీ చేస్తే అయ్యే ఖాళీలెన్ని కలిపి సుమారు 42 వేలు ఉంటాయన్నారు. వాటానింటికి కూడా వెంటనే నోటిఫికేషన్ వేయాలి. 5089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వేయడం సరైనది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచుకున్నదే ఉద్యోగాల కోసమని వారు అన్నారు.

కమ్యూనిస్టులు కీలకం

- ఎన్నికల్లో వీరు ఏకమైతే ఫలితాలు తారుమారయ్యే అవకాశం
- అధికార పార్టీపై ప్రజల వ్యతిరేకత
- వ్యతిరేక ఓటు చీలకపోతే కాంగ్రెస్‌కు లాభం
- ప్రతిపక్ష కాంగ్రెస్ వైపు ప్రజల చూపు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా ఉద్యమాలు అంటేనే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కమ్యూనిస్టులు గుర్తుకొస్తారు. సంఘటిత, అసంఘటిత కార్మికులను ఏకం చేసి వారికి కనీస వేతన చట్టం అమలు చేయాలని పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే. విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వాల చేత అమలు చేయిస్తున్నారు. వలసలు నివారించి మహబూబ్‌నగర్ వంటి ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలో ఉపాధి కోసం కేంద్రం చేత ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చేందుకు కీలకపాత్ర పోషించారు. దీన్ని ఇప్పుడు కేంద్రం నిర్వీర్యం చేస్తున్న క్రమంలో మళ్లీ చట్టాన్ని నిలబెట్టుకోవడానికి ఉద్యమాలు చేస్తున్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు వారికి అన్ని రంగాలలో సమ న్యాయం కోసం మహిళా బిల్లు కోసం పట్టు బడుతున్నారు. అంగన్వాడీలు ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ మున్సిపాలిటీ కార్మికులు అతిథి ఉపాధ్యాయులు కాంట్రాక్టు కార్మికులు స్కీం వర్కర్లు ఉపాధి రంగంలో పనిచేస్తున్న వారు ఇలా అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారి కనీస హక్కుల కోసం ఉద్యమాలు చేస్తున్నారు. ఆశాలు అంగన్వాడీలు ఉపాధి లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగ భద్రత విషయంలో సమ్మెలు చేసి ఫలితాలను సాధించుకున్నారు. కమ్యూనిస్టులంటే మంచి పేరు ఉంది. వీరు మద్దతు ఇచ్చే పార్టీల వైపు జిల్లా ప్రజలు చూస్తున్నారు.

ప్రభావం ఎలక్షన్లపై : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ప్రభావం ఉంది. ఇప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 14 నియోజకవర్గాల్లో తమ ఎమ్మెల్యేలున్నారు. మరోసారి గెలవడానికి వీరు ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ సైతం ఈసారి అధికార పార్టీనీ ఓడించేందుకు పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.వనపర్తి జిల్లా అమరచింత, ఆత్మకూరు వీపనగండ్ల ,వనపర్తి పట్టణంలో సీపీఐ(ఎం) కు ప్రజా పునాది ఉంది. నారాయణపేటలోనూ పార్టీ బలంగా ఉంది. నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట,బల్మూర్ ,తెలకపల్లి మండల పరిధిలో పార్టీకి మంచి పేరు ఉంది. మహ బూబ్‌నగర్ జిల్లా హన్వాడ, కోయిలకొండ జడ్చర్ల బాల నగర్ ప్రాంతాలలో కార్మిక సంఘాల బలంగా ఉంది. గద్వాల జిల్లాలోనూ పట్టుంది. వచ్చే ఎన్నికల్లో వీరు ఎటువైపు మొగ్గు చూపుతాయి. అటువైపు విజయ అవకాశాలు ఉంటాయని తెలుస్తోంది.

ఎన్నికలనగానే అనేక రాజకీయవాదాలు మన ముందుకు వస్తాయి. ప్రజా సమస్యలను ఎజెండాగా చేసి ఉద్యమాలు చేసేది కమ్యూనిస్టులే అన్నది సత్యం. ప్రజలకే కాదు ప్రభుత్వ రంగాలల్లో పనిచేస్తున్న సిబ్బంది కార్మికులు కర్షకుల సమస్యల పరిష్కారం కోసం వీరు పోరాటం చేస్తారు. మరో రెండు నెలల్లో తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఏవైనా కమ్యూనిస్టుల అవసరం కీలకంగా మారనుంది. కమ్యూనిస్టులు ఏ రాజకీయ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు అనే అంశాన్ని ప్రజలు మేధావులు నిషితంగా పరిశీలిస్తున్నారు. విశాల దక్పథం కలిగిన కమ్యూనిస్టుల నిర్ణయం సహేతకంగా ఉంటుందని వారి ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అందుకే కమ్యూనిస్టులు ఎటువైపు వెళ్తారని అంశం ఉమ్మడి జిల్లాలో ఇప్పుడు చర్చనీయాంశం అయింది.

కీలకం కానున్న బహుజనులు

జిల్లాల సామాజిక వర్గాలను పరిశీలిస్తే బీఎస్పీ ప్రభావం క్రమంగా పెరుగుతుంది. వచ్చే ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల బలం పనిచేస్తుంది. దళితుల్లో ఎక్కువమంది బీఎస్పీ వైపు మొగ్గు చూపుతున్నారు. దళిత సామాజిక రంగాలకు చెందిన వీరు వచ్చే ఎన్నికల్లో ఎవరికి మద్దతిస్తే వారు గెలిచే అవకాశాలు ఉన్నాయి. కమ్యూనిస్టులు బీఎస్పీకి చెందిన కార్యకర్తల ప్రభావం ఎన్నికలపై స్పష్టంగా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

యువత స్వయం ఉపాధితో ముందుకు రావాలి



నవ తెలంగాణ- మహమ్మదాబాద్

నిరుద్యోగులైన యువత ఓవైపు ఉద్యోగ అన్వేషణలో ఉంటూ పోటీ పరీక్షలో ప్రతిభను చాటుతూ మరోవైపు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. శనివారం మండల కేంద్రంలోని నూతనంగా ఎమ్మెస్ ఫుట్వేర్ షాప్ ను ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆర్థికంగా రాణించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని వాటితో స్వయం ఉపాధితో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి,మాజీ సర్పంచ్ చెంప బాయి, అక్బర్,మక్బూల్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

మహమ్మదాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల బతుకులు మార్చేందుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.శనివారం మొకర్లబాద్ గ్రామంలో యాదవులకు 12 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. యాదవులకు దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తున్నదన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంతోపాటు రైతు బీమా, రైతుబంధు రాష్ట్రంలో అన్ని వర్గాల కులవృత్తులకు సమక్షమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి, సర్పంచ్ రక్షిత, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రాంప్రసాద్, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి, గండీడ్ మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యానాయక్,బి రాజు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సేవలు మరువలేనివి



మహబూబ్ నగర్ : వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఉబెదుల్ల కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి తన హయాంలో రాష్ట్రాభివృద్ధికి ఎంతో పాటుపడ్డారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అధిక నిధులు విడుదల చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సీనియర్ నాయకుడు చంద్ర కుమార్ గౌడ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, రాఘవేందర్ రాజు,కంచిమి లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, మల్లు నరసింహారెడ్డి, వెంకటయ్య,కృష్ణయ్య,యాదిరెడ్డి, ఫయాజ్ , ఫహీం, చంద్రశేఖర్, ఫక్రు , నాగరాజు, అజీజ్, అషు, పీర్ సాదిక్, బాలస్వామి, సల్మాన్, సుభాష్ ఖత్రి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శనివారం బాలానగర్ మండల బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి ,హరి సింగ్ నాయక్. వెంకట్ రెడ్డి ,నరేందర్ రెడ్డి,ఉడత్యాల్ యాదయ్యా, బొడజనం పేట యాదయ్య,భాగం యాదయ్య ,అమ్మపల్లి గోవర్ధన్ ,రవి ,శ్రీనివాస్,జిల్లాల వెంకటయ్య,చంద్రబాబు నాయక్,భాస్కర్ గౌడ్,యాదయ్య,సాయి చరణ్,శ్రీశైలం,మగ్బుల్, నందారం యాదయ్య ,ఖలీల్,బాలానగర్ కళ్లెం యాదయ్యా,రవీందర్ నాయక్,రాజు నాయక్,చపల నర్సింలు, నేర్లపల్లి హన్మంతు,రాజు,శేఖర్ పాల్గొన్నారు.

పాలమూరు యూనివర్సిటీలో నూతన ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నిక



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ పాలమూరు యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలపై ఏమాత్రం దృష్టి సాధించడం లేదన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ,ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా ఎస్ఎఫ్ఐ ముందుండి పోరాటం చేయాలని వారు సూచించారు.పాలమూరు యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు మరింత పోరాటానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ యూనివర్సిటీ అధ్యక్షుడిగా మహేష్, కార్యదర్శిగా అజీమ్, ఉపాధ్యక్షులుగా అశోక్ దేవ్, రాఘవేందర్ సహాయ కార్యదర్శిగా రామకృష్ణ , మహేష్ ,రామకృష్ణ ,అబ్దుల్ సయ్యద్ తో పాటు 13 మందితో యూనివర్సిటీ కమిటీని ఎన్నుకున్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



నవతెలంగాణ- జడ్చర్ల

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. కావేరమ్మపేటలో (120) డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లక్కీ డిప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక. అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేస్తామని, ఈ ప్రక్రియ విడతలవారీగా కొనసాగుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో నిర్మించిన (120) డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లక్కీడిప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి, విస్తృతమైన స్క్రూటిని అనంతరం పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకే మొదటి ప్రాధాన్యతగా అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, కౌన్సిలర్లు జ్యోతి కృష్ణారెడ్డి, లతా, మహేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఇర్ఫాన్ బాయ్, పాలాది రామ్మోహన్, పిట్టల మురళి మరియు నాయకులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి 'ఫ్లాగ్ మార్చ్'



నవతెలంగాణ -మహబూబ్ నగర్

రాబోయే ఎలక్షన్స్, గణేష్ పండుగల దృష్టిలో పెట్టుకొని ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్, రూరల్ పోలీస్ సిబ్బదితో పాటు ఫ్లాగ్ మార్చ్‌లో జిల్లా ఎస్పీ కె నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్స్, గణేష్ పండుగల దృష్టిలో పెట్టుకొని ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఫ్లాగ్ మార్చ్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై మెట్టుగడ్డ సర్కిల్, షా షాప్ గుట్ట, బీకే రెడ్డి కాలనీ మీదుగా భగీరథ కమాన్ వరకు పోలీసు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా నందు శాంతిభద్రతలు కాపాడటానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపడుతున్నామని అందుకు ప్రజలు, ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది 40 మందితో పాటు ఫోర్స్ 70 మంది మొత్తం 110 మంది ఈ ఫ్లాగ్ మార్చ్ ఉన్నారని తెలిపారు.డీఎస్పీ మహేష్, డిప్యూటీ కమాండెంట్ శ్రీకాంత్, రూరల్ సీఐ స్వామి, ఇన్‌స్పెక్టర్, రూరల్ , ఫోర్స్, రూరల్ సిబ్బంది పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం-అమృతం

నవతెలంగాణ -జడ్చర్ల

నా మట్టి నా దేశం.ప్రతి గ్రామంలో మట్టి సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమరవీరుల సంస్మరణార్థం అమృత వాటిక నిర్మాణంలో భాగంగా శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపాలిటీ 3 వ వార్డులో గల ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర మట్టి సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అమృత కలశానికి పూజ నిర్వహించి మట్టి పోసి ప్రారంబించారు. రాజీవ్ నగర్ కాలనీ , వెంకటేశ్వర కాలనీ వాసుల ఇంటి నుండి మట్టి సేకరించారు. .ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జి మధుసూధన్ యాదవ్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు , కౌన్సిలర్ కుమ్మరి రాజు, రాపోతుల శ్రీనివాస్ గౌడ్, సామల నరసింహులు,అనంత కిషన్, రాజశేఖర్ రెడ్డి, కొంగలి శ్రీకాంత్, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, జ్యోతి, అంజలి, మురళి కృష్ణ,అమర్నాథ్ గౌడ్, మల్లేష్, గోపాల్, బాలస్వామి, బుక్క నవీన్ ,తిరుపతి ముదిరాజ్, శ్రీనాథ్, భరత్ గౌడ్, శంకరన్న, సందీప్, నరేష్, పవన్,లోకేష్, మహేష్ చారీ,ఆనంద్,సోషల్ మీడియా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కురుమ, యాదవలకు మహర్దశ

- మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో కురుమ యాదవులకు మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వీరన్నపేట యాదవ కమ్యూనిటీ హాల్ లో ఉచిత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అర్బన్ మండల పరిధిలోని 12 మంది లబ్ధిదారులకు 12 యూనిట్లు (252 గొర్రెలు) అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో గొర్రెల కాపరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉండేదని గుర్తు చేశారు. మేత కోసం మహబూబ్ నగర్ నుంచి ఆదిలాబాద్ కు గొర్రెలను తీసుకుని వెళ్లే వాళ్లను చూశామన్నారు. ఉద్యమ సమయంలో అనేకసార్లు ఆదిలాబాద్ లో మన పాలమూరు గొర్రెల కాపరులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో కులవృత్తుల వారి పట్ల గత ప్రభుత్వాలు ఎంతో అన్యాయంగా వ్యవహరించారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఉచిత గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించి, నేడు దేశంలోనే అత్యధిక గొర్రెల సంపద ఉన్న రాష్ట్రంగా మారిపోయిందని తెలిపారు. వ్యవసాయానికి పండుగ లాంటి వాతావరణం ఏర్పడిందని,. గొర్రెల ఎరువు కోసం అన్నదాతల నుంచి భారీగా డిమాండ్ పెరిగిందని గుర్తు చేశారు. తిరుమల హిల్స్ లో యాదవ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ఒక ఎకరా స్థలం, రూ.2 రెండు కోట్ల నిధులను కేటాయిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోరమని నరసింహులు వైస్ చైర్మన్ గణేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ల కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ- మిడ్జిల్

మోడీ ప్రభుత్వం కార్పొరేటర్ల కొమ్ముకాస్తూ పేద ప్రజల పుట్టగొడుతున్నారని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం మండలంలోని వాడియాల గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కూలీలతో కలిసి సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు నిరసన కార్యక్రమంలో భాగంగా కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర సరుకులు ధరలు ఆకాశం చేరుకున్నాయని దేశంలో రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలు అదుపు లేకుండా పెరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నాయని ప్రశ్నించారు. దేశంలో కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారని వీరిపైన పనుల భారం పెంచి మరింత దరిద్రంలోకి నెట్టుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినంక సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగుల పుట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల పైన దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల టార్గెట్ చేసుకొని సంక్షేమ పథకాలు అందకుండా అణగదుకుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. 2006 అటవీ హక్కుల చట్ట ప్రకారం 11.50 లక్షల ఎకరాలకు హక్కుపత్రాలు ఇస్తామని, కేవలం నాలుగు లక్షల ఎకరాలకు మాత్రమే హక్కుపత్రాలు ఇచ్చారని తెలిపారు. ప్రజలను ఏకం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై పోరాటం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న దేశవ్యాప్తంగా నిరసన ఉద్యమంలో రాష్ట్ర ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డల మధు, చిన్న నరసయ్య రంజిత్, కుమార్ ఉపాదా కూలీలు బంగారు జంగయ్య, నర్సమ్మ, పోచమ్మ, జంగమ్మ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

104 కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన



నవ తెలంగాణ మహబూబ్ నగర్

104 కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఒక్కరోజు నిరసన దీక్ష కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్నట్లు సిఐటియు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయవర్ధన్, సీఐటీయూ టౌన్ నాయకుడు జి రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో 104 ఉద్యోగుల 2008 నుండి డీఎస్ సి ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్ పద్ధతిలో జీవో నెంబర్ 1636, మెమో నంబర్ 2639 ప్రకారం గా పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో నియమించబడ్డారని తెలిపారు. డ్రైవర్లు టాటా ఎంట్రీ ఆపరేటర్లు టెక్నీషియన్స్ సెక్యూరిటీ గార్డ్స్ ఫార్మసిస్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రిక్రూట్మెంట్ చేశారని తెలిపారు. స్వరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం వచ్చాక 104 కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఆశించామన్నారు. కానీ అగమ్య గోచరంగా మారుద్దామని ఊహించ లేదన్నారు. గ్రామాలల్లో బీపీ ,షుగర్, గర్భిణీలకు, నెలకు ఒకసారి వెళ్ళి సేవలందిస్తున్న 104 కాంట్రాక్ట్ ఉద్యోగులకు కరోనా కాలంలో కూడా ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా సేవాలాందిస్తున్నట్లు వారు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చెయ్యకపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత వల్ల ఇలా జరుగుతుందని మండిపడ్డారు.ఎన్నో సంవత్సరాలుగా 104 ఉద్యోగుల క్రమబద్దీకరణ జరగాలని ఆశపడుతున్న జరగడం లేదన్నారు. తక్షణమే 104 ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల వేతనాలు చెల్లించుటలో ఏజెన్సీల్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు మరియు జీవిత బీమా సౌకర్యాలు పించాలన్నారు 104 ఉద్యోగులకు వారు ఇచ్చే ఆప్షన్ ప్రకారం సొంత జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అందరి ఉద్యోగులలాకా 104 ఉద్యోగులకు 35 క్యాజువల్ లీవులు మరియు ప్రభుత్వ ఉద్యోగం మాదిరిగా అన్ని రకాల సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని కలెక్టర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్ర, వేణు, వెంకటేశ్వర్ రెడ్డి ,రజాక్ ,వేణుగోపాల్, సుజాత, ఝాన్సీ, భారతి ,రాములు ,శేఖర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల సంక్షేమం : ఎమ్మెల్యే



నవతెలంగాణ- జడ్చర్ల

బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల సంక్షేమం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు తన్వీర్ ఆధ్వర్యంలో 300 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు.యూత్ కాంగ్రెస్ సభ్యులు 300 మందికి పైగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతన సభ్యులకు గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మైనార్టీ గురుకులాలు స్థాపించి ఒక్కో విద్యార్థిపై ఏడాదికి రూపాయలు 1,20,000 ఖర్చు చేస్తుందన్నారు. సబ్సిడీ ద్వారా మైనార్టీలకు త్వరలోనే రూపాయలు లక్ష ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఆడబిడ్డల పెళ్ళికి రూపాయిలు లక్ష 116 షాదీ ముబారక్ పథకం కింద అందజేస్తున్నామని, రంజాన్ పండుగకు పేద ముస్లింలకు తోఫాలు అందజేస్తున్నామన్నారు. విదేశీ విద్యను అభ్యసించే వారికి కూడా మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ ఓవర్సీస్ స్కాలర్షిప్ లను కూడా అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దూరపల్లి లక్ష్మీ రవీందర్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం వద్దు



నవ తెలంగాణ- ఆత్మకూర్

దళిత బందులో రాజకీయ ప్రవేశం లేకుండా ఎంపిక చేయాలని శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ మాట్లాడుతూ.రాజకీయ జోక్యం లేకుండా అర్హులను ఎంపిక చేయాలని, జిల్లా స్థాయిలో కలెక్టర్, అధ్యక్షతన తహసీల్దార్ ,ఎం కమిషనర్ల తో కూడిన కమిటీ ద్వారా దళిత బంధు అర్హులను ఎంపిక చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, విజయ్ కుమార్, రవి ,గోవింద్, ఆంజనేయులు, రంగన్న ,ఆనంద్ ,నిశాంత్, ప్రకాశం పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ వీపనగండ్ల

అర్హులైన ప్రతి ఒక్కరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్ ఓటర్ దరఖాస్తు చేసుకున్న వివరాలు, ఓటర్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలన చేశారు. ఫారం 6,7,8 కింద ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు కార్యక్రమంలో తాసిల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత్, ఆర్ ఐ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : రేవల్లి మండల కేంద్రంలో తహశీల్దార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ నమోదు దినోత్సవం సందర్భంగా, గ్రామపంచాయతీ దగ్గర నుండి గ్రామంలో ర్యాలీతో అవగాహన చేస్తూ తహసీల్దార్ లక్ష్మీదేవి తిరిగారు. లక్ష్మీ దేవి మాట్లాడుతూ (18) సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు తన విలువైన ఓటు హక్కును ఓటు కార్డు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివకుమార్, సహదేవుడు సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, శంకర్, శ్రీను మిగతా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండల పట్టణ మరియు వివిధ గ్రామాలలో శనివారం ఓటు నమోదు పోలింగ్ కేంద్రాలను ,ఓటు నమోదు ప్రక్రియను ఆత్మకూర్ తహసీల్దార్ రాజు, అమర చింత తహసిల్దార్ షేక్ చాంద్ పాషా పరిశీలించారు. అమరచింత మండలంలో సింగంపేట మరియు తదితర గ్రామాలలో పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

తలుపునూరు గ్రామాన్ని బదిలీ చేయాలి



రేవల్లి : తలుపునూర్ గ్రామ ప్రజలు 21 రోజులుగ కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్ష వనపర్తి జిల్లా నుండి తమ గ్రామాన్ని తొలగించి, నాగర్ కర్నూల్ జిల్లాలో కలపాలని గ్రామస్తులు సమ్మెలో పాల్గొన్నారు. శనివారం ధర్మ సమాజ పార్టీ నాయకులు " రాఖీ పౌర్ణమి " సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేతికి రాఖీలు కట్టి. దీక్షలో పాల్గొన్న గ్రామస్తులకు మద్దతు పలుకుతూ గ్రామాన్ని కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌళ్ల ఎల్లస్వామి,వడ్డేమాన్ చిన్న రాములు, కురుమూర్తి, వడ్డేమాన్ రాములు,కల్మురి కూర్మయ్య, కొమ్ము కృష్ణయ్య,కొమ్ము నరసింహ్మా పాల్గొన్నారు.

జిల్లాలో సదరం సర్టిఫికెట్లు కానున్నది

రేవల్లి : రేవల్లి మండల దివ్యాంగులందరికీ ఈనెల సెప్టెంబర్ ఆన్లైన్లో 4-9-2023 రోజున సాయంత్రం నాలుగు గంటల నుండి మీ సేవలో స్లాట్ బుకింగ్ అందుబాటులోకి రానున్నదని డాక్టర్ల చేత వికలత్వ అన్నారు. ఒక నెల లోపు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు వారం వారం సదరం క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది కావున, అర్హులైన దివ్యాంగులు %oు% రెన్యూవల్ కానీ అర్హులు సదరం సర్టిఫికెట్ల కోసం,మి దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోగలరు. ఈ నెలలో సూచించిన తేదీలలో వనపర్తి జిల్లా జనరల్ ఆస్పత్రి యందు సంబంధిత డాక్టర్ల చేత వికలత్వ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని. సదరం సర్టిఫికెట్లను పొందవచ్చును. వికలాత్వ నిర్ధారణ పరీక్షలకు వెళ్లేటప్పుడు కావలసిన ఆధారాలు. ఆధార్ కార్డు జిరాక్స్, మీసేవ రసీదు, పాత సదరం సర్టిఫికెట్స్, పాస్ పోర్టు ఫోటో, మరియు ఎక్స్ రే మెడికల్ రిపోర్ట్ తీసుకొని సదరం క్యాంపు వెళ్లవలసిందిగా తెలిపారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలములోని దుప్పల్లి గ్రామ ఎంపిటిసి శాంతమ్మ భర్త పెద్ద తిమ్మన్న శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ మండల నాయకులతో కలిసి శనివారం నాడు కుటుంబాన్నీ పరామర్శించారు.భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పెద్ద తిమ్మన్న కుమారుడు లక్ష్మీ నారాయణను ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నెలకొల్పారు.వీరి వెంట జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి,ఎంపిటిసిలు కురుమన్నసరస్వతి రాంచందర్, ఉప సర్పంచ్ మనివర్ధన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో శనివారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేత సంఘ నాయకులు పాత బస్టాండ్ దగ్గర టిఆర్ఎస్ జండా కట్ట దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు మరియు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గార్ల ఫోటోలతో కూడిన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులు సొంత గ్రామంలో ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేనేత మిత్ర పథకం, కింద పథకంలో నేతన్నకు చేనేత భీమా, నేత కార్మికులకు పింఛన్ వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ చేనేత కార్మికులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇటి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణ గౌడ్, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్ ,పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు ,టిఆర్ఎస్ నాయకులు రాజేందర్ సింగ్ నాయకులు ,చేనేత కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని జలాలతో అభిషేకాలు

నవతెలంగాణ - మదనాపురం

వర్షాలు సమృద్ధిగా కురవాలని జలాలతో ఆంజనేయ ఆలయంలో గ్రామస్తులు శనివారం నాడు అభిషేకాలు నిర్వహించారు.మదనాపురం మండలములోని కొన్నూర్ గ్రామానికీ చెందిన నాయకులు, రైతులు తాము పండించిన పంటలు మంచిగా పండాలని ఆశిస్తూ బిందెలలో నీటిని నింపుకుని గ్రామంలోని ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాలతో పూజలు చేపడుతూ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జగన్, ఎంపిటిసి శరత్ రెడ్డి, ఉప సర్పంచ్ రఘు నాథ రెడ్డి, నాయకులు అచ్యుత రెడ్డి, తిరుపతయ్య,సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు ' కాంగ్రెస్ '

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు కార్యక్రమాన్ని చేపట్టారు.సందర్భంగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ 500 కు సిలిండర్ , ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షలు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు, వల్లభ పురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, పాన్‌గల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు



నిరీక్షణ.. ఫలించేదన్నడో..?

- 25 ఏండ్ల నుంచి పోరాటం
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత పట్టణంలో సొంత ఇండ్ల స్థలాలు, ఇండ్లకు దాదాపు 25 ఏళ్ళ నుండి పోరాడుతున్నారు. పట్టణంలోని దుంపాయి కుంటలో సర్వే నంబర్ 586, 587 నందు 14.32 గుంట లు కలదు. దీనినిదాదాపు 526 మంది లబ్ధిదారులు అక్టోబర్ 31 న,1997, అప్పటి మాజీ ఎమ్మెల్యే దివంగత కొత్తకోట దయాకర్ రెడ్డి ఒక్కొక్కరికి40 పొడవు 30 వెడల్పు చొప్పున ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేకమార్లు హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు విన్నవించారు. అయినా ఆచరణ నోచుకోలేదు. 10 సంవత్సరాల క్రితం హద్దులకు ఏర్పాటుకు ప్రయత్నించేటప్పటికీ ఆచరణకు నోటుకోలేదు. అందుకని తిరిగి సెప్టెంబర్ 6,2022 నుంచి గుడిసెలు వేసుకుని లబ్ధిదారులు వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ ప్రదేశాన్ని రాష్ట్ర, జిల్లా నాయకులు పలుమార్లు సందర్శించి లబ్దిదారులకు మద్దతు తెలిపారు. ప్రారంభంలో కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ,వ్యవసాయ సంఘము రాష్ట్ర కార్యదర్శి



వెంకట్రాములు, అధ్యక్షురాలు అరుణ జ్యోతి సందర్శించి ఆందోళనదారులకు మద్దతు తెలుపారు. అప్పటినుండి బతుకమ్మ, జనాజాగరణ, జెండా ఆవిష్కరణ,వివిధ నాయకుల జయంతి వేడుకలు కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం అటి స్థలంలో 2ఎకరాలు భగీరథ కోసం, 1 ఎకర పోలీస్ స్టేషన్ కోసం, 1 ఎకర, సమీకృత మార్కెట్ కోసం 4 ఏకరాలు, ప్రభుత్వం సేకరిస్తున్నది , అయినా మిగిలిన భూమి 3 నుండి 4 ఏకరాలు మిగులుతుంది కావున ఇటీవల అటి స్థలాన్ని రెవెన్యూ అధికారులు, పరిశీలించి గుడిసెలు వారి దగ్గరలో ఉన్న ఆధార్ కార్డులను గతంలో ఇచ్చిన పటా పత్రాలను పరిశీలించి నమోదు చేసుకున్నారు.. ఆ స్థలాలను గతంలో పట్టా పొందిన పట్టాదారులకు ఇల్లు లేని వారిని గుర్తించి స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

దుంపై కుంటలోని గతంలో పట్టాలు పొందిన వారితోపాటు అద్దె ఇళ్లలో నివాసం ఉన్న వారిని, ఉమ్మడి కుటుంబం గల వారిని సర్వే చేయాలి.అమరచింత పట్టణంలో సొంత ఇండ్ల స్థలాలు, ఇండ్లకు దాదాపు 25 ఏళ్ళ నుంచి పోరాడుతున్నారు. ఇప్పటి వరకు అనేకమార్లు హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు విన్నవించారు. అయినా ఆచరణ నోచుకోలేదు. 10 సంవత్సరాల క్రితం హద్దులకు ఏర్పాటుకు ప్రయత్నించేటప్పటికీ ఆచరణకు నోటుకోలేదు.ఇల్లు లేని వారిని గుర్తించి స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరారు.

సమస్యను పరిష్కరించాలి



దుంపై కుంటలోని గతంలో పట్టాలు పొందిన వారితోపాటు అద్దె ఇళ్లలో నివాసం ఉన్న వారిని, ఉమ్మడి కుటుంబం గల వారిని సర్వే చేయాలి. ఈ స్థలంలో ప్లాట్లల్లో హద్దులు ఏర్పాటు చేసి లబ్దిదారులకు న్యాయం చేయాలి.

బి అజయ్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

"ఇటీవల పరిశీలించారు"



ఇటీవల రెవెన్యూ అధికారులు మా ఇంటి దగ్గరికి వచ్చి దుపాయి కుంటలోని ప్లాట్ల పత్రాన్ని పరిశీలించారు. ఇంటి స్థలం కేటాయించి ,ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నాను.

బి సత్యమ్మ, అమరచింత

"సంవత్సరం నుండి తడకల లోనే నివాసం"



మా కుటుంబం సంవత్సరం నుండి ఇద్దరు ఆడపిల్లలతో ఇట్టి తడకల ఇంటిలోనే నివాసం ఉంటున్నాం. కావున ఇంటి స్థలము, ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.

బి కవిత ,అమరచింత

ఓటర్ల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- కలెక్టర్ల ఆదేశించిన ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ- వనపర్తి

కొత్త ఓటర్ల నమోదు కోరకు వస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రారంభమైనందున ఆన్లైన్ లేదా ఆఫ్ లైన్ ద్వారా వచ్చిన ఓటరు నమోదుకు వస్తున్న ఫారం -6 లేదా మార్పులు చేర్పులకు వస్తున్న ఫారం -7,8 లను బి.ఎల్. ఒ ల ద్వారా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. గత ఎన్నికలలో జరిగిన ఇబ్బందులు, లేదా అధికంగా పట్టుబడిన డబ్బులు, మద్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. డూప్లికేట్, మరణించిన ఓటర్లను తొలగించే ముందు ఒకటికి రెండు సార్లు బి.ఎల్. ఒ ల



ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసుకుని తగిన ఆధారాలతో తొలగించాల్సి ఉంటుందని తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు అసైన్డ్ కానీ ఫారాలను సైన్ చేయడం జరిగిందని తెలిపారు. ఇక నుండి రోజువారీగా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ క్యాంపెయిన్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి : అక్టోబర్ ఒకటి నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకోబోయే ప్రతి యువతి యువకుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ బి.ఎల్. ఒ లను ఆదేశించారు. సెప్టెంబర్, 2,3 వ తేది శనివారం, ఆదివారం రెండురోజులు ఓటర్ జాబితా పై ఓటర్లకు అవగాహన, కొత్త ఓటర్ల నమోదు,ఇతర మార్పు చేర్పులకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. శనివారం ఉదయం మర్రికుంట పోలింగ్ బూత్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో బి.ఎల్. ఓ లు ఓటరు జాబితా పట్టుకొని ఉన్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ బాలుర పాఠశాల లో విద్యా శాఖ ద్వారా ఉన్నతి కార్యక్రమం పై జరుగుచున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులకు జరుగుచున్న ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు సరళమైన పద్ధతిలో పిల్లలకు అర్థమయ్యే విధంగా ఎలా బోధించాలో ఉన్నతి కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఇదే అంశం పై కలెక్టర్ ఉపాధ్యాయులకు మెళుకువలు నేర్పారు.

మానవత్వాన్ని చాటుకున్న పోలీస్ సిబ్బంది

నవ తెలంగాణ - రేవల్లి



రేవల్లి మండలం వివిధ సమస్యలపై వస్తున్న మండల ప్రజలకు వారి సమస్యలను పరిష్కరించడమే కాకుండా, రోజు మధ్యాహ్న సమయంలో పోలీస్ సిబ్బంది ఆకలితో ఉన్న వారిని ఆకలి తీరుస్తున్నారని ప్రజలు చెబు తున్నారు. అదేవిధంగా శనివారం తలుపునూరు గ్రామానికి చెందిన వృద్ధు రాలైన కన్న కొడుకైన తన పేరు మీద ఉన్న ఆస్తిని కొడుకు రాయించుకొని, సరిగా చూసుకోకపోవడమే కాకుండా, భోజనం కూడా పెట్టడం లేదు. సమస్యను రేవల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ చెప్పగా ఎస్సై స్పందించారు. ఎస్సై తన కింద సిబ్బందికి చెప్పి భోజనం పెట్టించారు. తన కొడుకును స్టేషన్ కు పిలిపిచ్చి తమ సమస్యను పరిష్కరించామని తెలిపారు.

కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

మదనాపురం : మదనాపురం మండలములోని దుప్పల్లి గ్రామ ఎంపీటీసీ శాంతమ్మ భర్త పెద్ద తిమ్మన్న శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మండల నాయకులతో కలిసి శనివారం కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు .అనంతరం పెద్ద తిమ్మన్న కుమారుడు లక్ష్మి నారాయణను ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చారు.వీరి వెంట మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

వాల్మికి మహర్షి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

మదనాపురం : మదనాపురం మండలములోని తిర్మలాయపల్లె గ్రామంలో శనివారం వాల్మికి మహర్షి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజను చేసినట్లు గ్రామ వాల్మీకి సంఘ నాయకులు గడ్డమీది రవి తెలిపారు.గ్రామంలోని వాల్మికి సోదరులందరూ కలిసి ఐక్యంగా విగ్రహ ఏర్పాటుకు అంగీకరించుకొని దిమ్మె కోసం పనుల ప్రారంభానికి శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు.

వ్యక్తి కేసు నమోదు

రేవల్లి : రేవల్లి మండలం చిర్కపల్లి గ్రామానికి చెందిన కోనేరు లక్ష్మి. తన మరిది అగు చిన్న ఎల్లస్వామి. " వ్యక్తి పాత కక్ష్యాలు మనసులో పెట్టుకొని శనివారం లక్ష్మీ పై ఘర్షణ దిగి చేయి చేసుకున్నాడని రేవల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని ఎస్సై శివకుమార్ తెలిపారు.

వెంకటేశ్వర్లు ఆశయ సాధన కోసం కృషి చేయాలి



వీపనగండ్ల : వెంకటేశ్వర్లు ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు సంగినేనిపల్లి గ్రామ సర్పంచ్ మౌలాలి అన్నారు మండల పరిధిలో సంగి నేనిపల్లి గ్రామంలో వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థూపక ఆవిష్కరణ గ్రామ సర్పంచ్ ఆర్ మౌలాలి చేపట్టారు.అనంతరం వెంకటేశ్వర్లకు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి చారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మౌలాలి కృష్ణయ్య, రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో వెంకటేశ్వర్లు పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ముందుండి పనిచేసేవారని కొనియాడారు. ఆయన లేని లోటు పార్టీకి తీరనిలోటు అని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బి కృష్ణయ్య వీ కృష్ణయ్య, ఆశన్న, బాల గౌడ్ నాయకులు రాముడు, ముత్యాలు ,రవి , ఆంజనేయులు గౌడ్, శేఖర్, వీరయ్య, ఆంజ నేయులు, కుటుంబ సభ్యులు శ్రీనివాసులు, చిట్టెమ్మ, శివ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

- సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ - వనపర్తి

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కురుమయ్య అన్నారు. సెప్టెంబర్ 2న వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి డి కురుమయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ," నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి. నరేంద్ర మోడీ గారు నేను అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానన్న ప్రధానమంత్రి ఈరోజు ధరలు ఆకాశాన్ని ఉంటాయని చెప్పారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ ధరలు సంబంధించి 200 తగ్గిస్తూ ప్రభుత్వము ప్రకటించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు 450 రూపాయలు గ్యాస్ సిలిండర్ ధర ఉన్నది. పాధి హామీ పనికి నిధులు కోత పెడుతున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం బడ్జెట్లో 98 వేల కోట్ల రూపాయలు కేటాయించి, నేటి బడ్జెట్లో 60 వేల కోట్లకు కుదించారు. అంటే 30,000 కోట్ల రూపాయలు ఉపాధి నిధులు కోతపెట్టారని తెలిపారు.మత





ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపిని అర్థం చేసుకొని దాన్ని ఓడించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు జీ మదన్, పరమేశ్వర చారి, నాయకులు జి. బాలస్వామి, జి .గట్టయ్య,కురుమయ్య, మన్యం, బీసన్న ,మ ద్దిలేటి ,గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు, మౌలాలి, కృష్ణయ్య అన్నారు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని సంగి నేనిపల్లి , బొల్లారం గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ పెట్టు బడి దారులకు రాయితీలు కల్పిస్తుందన్నారు. నిత్యవసరలను పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై హక్కులపై కాలరాస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు రామచంద్రయ్య గౌడ్, బాల గౌడ్, రాముడు, ముత్యాలు, రవి, వి కృష్ణయ్య, రామకృష్ణ, రంగస్వామి, తిరుపతయ్య, వెంకట స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

నవతెలంగాణ - మదనాపురం

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేశారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, నాయకులు అంజద్ అలీ,సాయిబాబా,శేఖర్ రెడ్డి, భషీర్,రాములు, కోటేష్, బాలస్వామి, విజయ్, రాములు,శ్రీనివాసులు,ఖాజారామ్, మన్యం కొండ, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించి,అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.పేద



విద్యార్థులకు పీజీ రీయంబర్స్ మెంట్, 108 అంబులెన్స్ సౌకర్యం, రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ వంటి ఎన్నో పతకాలను ప్రవేశ పెట్టిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షుడు విజయ్ వర్ధన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ,టౌన్ యువజన అధ్యక్షుడు సాయి గౌడ్,జిల్లా సెల్ నాయకులు సర్వేశ్,సీనియర్ నాయకులు దాయకర్ రెడ్డి, ,జిల్లా సెల్ నాయకులు రాములు యాదవ్,మాజీ డైరెక్టర్ రాములు,, టౌన్ ఉపాధ్యక్షులు సునీల్,రజక నరసింహ,మండల సీనియర్ యుగేందర్‌రెడ్డి, నరసింహనాయుడు, కంచిరవుపల్లి గ్రామ అధ్యక్షుడు రాములు,నరేందర్,వినయ్,గంధం అంజి,బొట్టు శ్రీను మాలపల్లి రాముడు తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : గోపాల్ పేట్ మండల కేంద్రంలోని శనివారం రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర " వైయస్ రాజశేఖర్ రెడ్డి " 14 వ వర్ధంతిని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ (రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి) పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పి సుధాకర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆర్టీఏ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వీరమల్లు, నాగన్న గౌడ్, దేవరాజు యాదవ్, బాలకృష్ణ, నాయుడు, మెడికల్ రాజుగారు, ఎల్లా గౌడ్, చాకలి పల్లి గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, బుద్దారం గ్రామ అధ్యక్షుడు చంద్రయ్య, హోటల్ శ్రీను, యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, చాకలపల్లి ఈశ్వరయ్య చెన్నూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో పోషకాల వారోత్సవాలు



అచ్చంపేట : ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో పోషకాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం మండల పరిధిలోని అయినా సెక్టార్ పరిధిలో గల బుడ్డ తండా అంగన్వాడి కేంద్రంలో పోషకాల వారోత్సవాలు నిర్వహించారు. ప్రాజెక్ట్ సీడీపీఓ దమయంతి గర్భిణీలు, బాలింతలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతిరోజు తీసుకునే ఆహార పదార్థాలలో ఏఏ ప్రధాన విటమిన్స్ ఉండాలనేదానిపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, కిషోర బాలికలకు రక్తహీనత నివారణకు పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎక్కువగా ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రాధిక, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

గద్దర్ సంస్కరణ సభ కరపత్రం ఆవిష్కరణ



ఉప్పునుంతల : ఈనెల 13వ తేదీన అచ్చంపేట అమరవీరుల స్థూపం దగ్గర సాయంత్రం 4గంటలకు నిర్వహించే యుద్ధ నౌక గద్దర్ సంస్కరణ సభను విజయవంతం చేయాలని శనివారం మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు యాదయ్య, యురేనియం జేఏసీ నాయకులు నాసరయ్య, పాలమూరు అధ్యయన వేదిక లక్ష్మీనారాయణ, టీడీఎఫ్ జిల్లా అధ్యక్షులు జక్క రామస్వామి, డీటీఎఫ్ మండల నాయకులు లక్ష్మీనారాయణ, ప్రజా కళాకారుడు జక్కగోపాల్, ఉద్యమ నాయకులు చేవ్వ పాండు, జక్క నాగేష్, ప్రజలు పాల్గొన్నారు. ప్రజా యుద్ధ నౌక గద్దరన్న సభను విజయవంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ప్రజలు ప్రజాస్వామ్య వాదులు గద్దర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పాలెం బీఏ.ఎల్ విద్యార్థులు ఘణ విజయం

- సెంట్రల్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్



బిజినేపల్లి : మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ.ఎల్-తెలుగు తృతీయ సంవత్సరం విద్యార్థులు ర్యాంకు ల వర్షం కురిపించి కళాశాల కీర్తిని చాటార ని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విద్యారాణి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి పీజీ ప్రవేశాలకై ఉమ్మడి జాతీయ స్థాయి ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహించగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఎం.ఏ తెలుగు కోర్సునందు ఎస్.పవిత్రకు ఫస్ట్ ర్యాంక్, బి.అనిల్‌కు 46వ ర్యాంక్, యం.ప్రమీలకు 60వ ర్యాంక్‌లు వచ్చాయాన్నారు. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎంట్రెన్స్‌లో ఎం.ఎస్.డబ్ల్యూ కోర్సులో ఎస్.ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలో 311వ ర్యాంక్ సాధించాడన్నారు. ఈ ఫలితంగా రాష్ట్రంలో ఉన్న డిగ్రీ కళాశాలకు పాలెం కళాశాల తలమానికంగా నిలిచి, పేరు ప్రఖ్యాతులు సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ కళాశాలలో లేని ఈ బీఏ.ఎల్- తెలుగు కోర్సు పాలెం కళాశాలలో కొనసాగుతూ బీద విద్యార్థుల పాలిట కల్పతరు వుగా నిలిచిందని, ఎందరో విద్యార్థులను ఆణిముత్యాలుగా నాటి నుండి నేటి వరకు తీర్చిదిద్దుతుందన్నారు. మా కళాశాలకు ఈ ఫలితాలు కూడా ఒక మకుటం లాంటిదని, కొద్ది రోజులలో మా కళాశాల అటానమస్ గుర్తింపు కూడా సాధించ బోతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు. కళాశాల అధ్యాపకులు కృష్ణయ్య, నాగరాజు, సుష్మ, శివ, నాగలింగం, రాధాకు మారి, స్వప్న, రామకృష్ణ, రవికుమార్, రమేష్, కృష్ణతేజ, యాదగిరి, మహేశ్వర్ జి,హమీద్, మనోజ్ విద్యార్థులను అభినందించారు.

అర్హులైన వారికి డ్రైవింగ్ లైసెన్స్ అందించడమే ధ్యేయం



వెల్దండ : కల్వకుర్తి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి యువతి , యువకులతో పాటు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ అందియడమే ధ్యేయం. ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపును ఆయన ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో, పెద్ద గ్రామ పంచాయతీలలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపులు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. కల్వకుర్తిలో నిర్వహించిన క్యాంప్ పెద్ద ఎత్తున మధ్యాహ్నానికే 1100కి పైగా అప్లికేషన్‌లు అందాయని తెలిపారు. లైసెన్స్ కావలసిన అభ్యర్థులు ఆధార్ కార్డు, పదవ తరగతి మోమో జిరాక్స్‌లతో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సంఘం మండల అధ్యక్షులు రషీద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎర్ర శ్రీను, మాజీ సర్పంచులు లాలు నాయక్, రామచంద్రయ్య , ఉపేందర్, తరుణ్ స్వామి, కొండల్ యాదవ్, లక్ష్మణ్, నర్సింగ్, లోక్య, రమేష్, మోత్యా, మహిపాల్, సురేందర్, గంగిరాం, కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆదిత్యుని కొరకు సుదీర్ఘ ప్రయాణం

మహబూబ్‌నగర్ డెస్క్ : చంద్రయాన్-3తో యావత్ ప్రపంచం మన దేశం వైపు చూసేలా చేసిన భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్త లు, ఇంజనీర్లు సూర్యుని రహాస్యాలను తెలుసుకునేం దుకు తయారు చేసిన ఆదిత్య-ఎల్1 ఉపగ్రహం విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్ళేలా చేసి మన సత్తా మళ్ళీ అంతర్జాతీయ వేదికపై గర్వపడేలా చేసారని జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ ఐఐటీ ఫ్యాకల్టీ, శ్రీ శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు ఫిజిక్స్ అరుణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ చంద్రుని దాటి నేడు 15లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న మన మనుగడకు మూలమైన ఆదిత్యుని అంతరంగాన్ని శోధించడానికి సిద్ధమైన లగ్రాంజ్ పాయింట్‌ను చేరుకునే లక్ష్యంతో తయారైన ఈ ప్రయోగం ద్వారా భవిష్యత్తులో యువత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఓ స్ఫూర్తి అని, త్వరలోనే మన దేశం నుంచి మానవ సహిత అంతరిక్ష యాత్రలను చూస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అసోసియేషన్ సభ్యులు ఫిజిక్స్ అరుణ్, శ్రీనివాస్, రవికిరణ్, ఎల్లన్న, మహేష్, స్వామి, శివ హర్షం వ్యక్తంచేశారు.

చెంచుల సంక్షేమానికి కృషి చేయాలి : బీఎల్పీ

బల్మూరు : చెంచుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని బీఎల్పీ నాయకులు శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని బాణాల గ్రామాన్ని ఆదివాసి చెంచు గూడను బహుజన లెఫ్ట్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఎలిమినేట్ శ్రీశైలం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎం.గౌడ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలామంది ఆదివాసులకు ఇల్లు, వ్యవసాయ భూములు, చేతిలో వృత్తి లేదన్నారు. రేషన్ కార్డులు లేక పింఛన్లు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెంచులకు గిరిజన బంధు ప్రకటించి రూ.10లక్షలు ఆదివాసి కుటుంబాలకు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేపట్టి ప్రతి ఆదివాసి కుటుంబానికి రూ.15లక్షలు అందించాలన్నారు. భూమిలేని నిరుపేదలకు భూములు పంచి బతుకు భరోసాగా పాస్‌బుక్ ఇచ్చి ఒక్క సంవత్సరానికి రూ.80వేలు ఉచితంగా పేదల అకౌంట్లో జమ చేయాలని కోరారు. రేషన్ కార్డులు లేని వాళ్లకు వెంటనే రేషన్ కార్డులు అందించి, పెన్షన్స్ లేని వాళ్లకు వెంటనే పెన్షన్స్ అందించాలన్నారు. కార్యక్రమంలో బీఎల్పీ కార్యకర్తలు, గ్రామ గిరిజన చెంచులు ఉన్నారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి

వంగూరు : గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశ వర్కర్లకు పారితోషికం పెంచి రూ. 18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు అన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వెట్టిచాకి చేయిస్తున్నాయని విమర్శించారు. కరోనా సమయంలో ఆశా వర్కర్లు చేసిన సేవలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అవార్డు అందజేసినా, వారికి వేతనాలు పెంచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 2021 నుంచి పీఆర్సీని అమలు చేయాలన్నారు. 32 రికార్డులు ప్రభుత్వ సరఫరా చేయాలని ప్రమాద బీమా వర్తింపచేయాలన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన వారికి పది లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ సమస్యలను పరిష్కరించకపో తే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో ఆశా వర్కర్ల మండల కార్యదర్శి ఉమాదేవి, మండల ఉపాధ్యక్షురాలు సుమతమ్మ, ఆశ వర్కర్లు అలివేల, వెంకటమ్మ, ధనమ్మ, అన్నపూర్ణ, ప్రియాంక పాల్గొన్నారు

జైపాల్ యాదవ్ అభ్యర్థిత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత..!

- ఆయనకు ఇచ్చిన టికెట్ రద్దు చేయాలని డిమాండ్



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించడంతో ఆశావాదులతో పాటు ముఖ్య నాయకులు ఆయన అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జైపాల్ యాదవ్‌ను మార్చకపోతే ఓడించి తీరుతామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వర్గీయులతోపాటు, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ తదితర నాయకులు జైపాల్ యాదవ్‌కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. మాడుగుల, కడ్తాల్, తలకొండపల్లి మండల కేంద్రాల్లో స్థానిక నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి జైపాల్ యాదవ్‌కు ఇచ్చిన టికెట్ రద్దు చేయాలని లేని పక్షంలో ఆయన ఓటమి ఖాయమని స్పష్టం చేస్తున్నారు. జైపాల్ యాదవ్‌కు ఎట్టి పరిస్థితిలో సహకరించబోమని కుండబద్దలు కొడుతున్నారు.

ఇటీవల తలకొండపల్లి మండల కేంద్రంలో అధికార పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలించారు. జైపాల్ యాదవ్‌కు ఇచ్చిన టికెట్టు వెంటనే రద్దుచేసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ ఇవ్వాలని వారు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మండలానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈ పరిణామాలు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వర్గీయులకు మింగుడు పడడం లేదు నియోజకవర్గంలో అధికార పార్టీలో నెలకొన్న విభేదాలు రోజురోజుకు చాపకింద నీరులా విస్తరిస్తూ ఎప్పుడు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో అంతు చిక్కడం లేదు. మరోవైపు సిట్టింగ్ అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని ప్రచారం సాగుతుంది. అభ్యర్థిని ప్రకటించిన తర్వాత పలు దఫాలు సర్వే నిర్వహించి వారి పనితీరు మెరుగుపడితేనే టికెట్టు ఉంటుందని లేనిపక్షంలో మరొకరికి అవకాశం కల్పించే అవకాశం ఉందని ప్రచారం సాగుతుంది. అందులో కల్వకుర్తి నియోజకవర్గం సైతం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మొత్తం మీద నియోజకవర్గంలోని అధికార పార్టీ

సంక్షేమ పథకాల అమల్లో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం

- ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు
- పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

సంక్షేమ పథకాలు అమలవుతున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. పట్టణంలోని 10, 11, 12, 20 వార్డులలో రూ.2.03కోట్ల పనులకు శనివారం మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ప్రతి ఇంటికి త్రాగునీరు, ప్రతి ఇంటికి ఏదో ఒక దశలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఇక్కడ ఉన్న కొంతమంది రాజకీయ నాయకులు నాపై ఎన్ని కుట్రలు చేసిన నా గెలుపును ఎవరు ఆపలేరన్నారు. అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే ఇక్కడి ప్రాంత నాయకులు అడ్డుపడుతున్నారని విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి మాత్రం ఆగదన్నారు. 10వ వార్డులో రూ.50లక్షలు,11వ వార్డులో రూ.54లక్షలు, 12వ వార్డులో రూ.54లక్షలు, 20వ వార్డులో రూ.45లక్షలతో డ్రెయిన్లు, సీసీ రోడ్లకు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా రాజీవ్ నగర్



కాలనీలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కాలనీకి చెందిన 20మంది ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజా విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పర్వతాలు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, కౌన్సిలర్లు ఖాజాబీ కుత్బుద్దీన్, రమేష్ రావు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి నివాసంలో డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి లేని లోటు కాంగ్రెస్‌కి తీరని లోటన్నారు. ఆయన ఆశయాల కోసం కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని కోరారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాదయాత్ర చేసి 2004 శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అధికస్థానాలు సాధించి వై.ఎస్ఆర్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాడన్నారు. జలయజ్ఞంకు ప్రాధాన్యం ఇవ్వడంతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన వెంటనే తొలి సంతకం ఉచిత విద్యుత్తు ఫైల్‌పైనే చేశాడన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108, ఉచిత గృహాలు వంటి సంచలనాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బాలా గౌడ్, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమాజీపేట్ పండు, తాడూరు మండల అధ్యక్షుడు ఐతోల్ లక్ష్మయ్య, కౌన్సిలర్స్ ఎండి.నిజాముద్దీన్, సుల్తాన్, తీగల సురేంద్ర, సింగర్ సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, సలీం, నిరంజన్, నాగులయ్య, ఆయుబ్ ఖానా, భీముడు, సత్యం, ప్రవీణ్, రాజు దామోదర్ రెడ్డి, అహ్మద్, కాశీనాథ్ పాల్గొన్నారు.





ఉప్పునుంతల : మండల కేంద్రం పోచమ్మ చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అనంత రెడ్డి, ఐఎస్టీయూసీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, సీసెల్ గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మల్లారెడ్డి, రాములు, జంగయ్య, నరేందర్ రెడ్డి, రామస్వామి, బాల చంద్రయ్య, మల్లయ్య సైదులు, నర్సింహ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోగిలి మహేష్, ఇంచార్జి శేఖర్ గౌడ్, వార్డు మెంబర్ భాస్కర్ పాల్గొన్నారు.

కల్వకుర్తి : వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని రాజశేఖర్ రెడ్డి కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వెల్దండ : వైఎస్.రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శనివారం వెల్దండ కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి వైఎస్ఆంర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోతీలాల్ నాయక్ , మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి , కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ , యువజన కాంగ్రెస్ రాష్ట, మండల నాయకులు తక్కెళ్ల పల్లి శేఖర్ , కడారి శ్రీనివాస్ యాదవ్ , రమేష్ , సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లారావ్ , నాయకులు ఎర్ర శ్రీను , కొండల్ యాదవ్ , చంద్ర శేఖర్, శ్రీను నాయక్ , గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..

ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాయి : సీపీఐ(ఎం)



కల్వకుర్తి : దాదాపు పది సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్రాలను పాలించిన ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించి ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయా యని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శనివారం కల్వకుర్తి పట్టణంలో ని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిది న్నర ఏళ్లపాటు ప్రజలపై పన్నుల భారం విధించి ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ వంటగ్యాస్ సిలిండర్ రూ.200 తగ్గించి మరోసారి ఎన్నికలలో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. నరేంద్ర మోడీ, కేసీఆర్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని వారిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గీత, దేశ్య నాయక్, సిపిఎం నాయకులు ఆంజనేయులు, బి ఆంజనేయులు, బాల్ రెడ్డి, బాలస్వామి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని రేషన్ డీలర్లు



అచ్చంపేట : పట్టణంలోనీ రేషన్ డీలర్లు సమయపాలన పాటించడం లేదు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రతి నెల బియ్యాన్ని సివిల్ సప్లై స్టాక్ పాయింట్ నుండి రేషన్ షాప్‌కు వచ్చిన బియ్యాన్ని లబ్ధిదారులకు సకాలంలో ఇవ్వడంలో డీలర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సివిల్ సప్లై శాఖ నిబంధన ల ప్రకారం ప్రతిరోజు ఉదయం 10గంట ల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు, నెలలో 15రోజులు బియ్యం పంపి ణీ చేయవలసి ఉంటుంది. పట్టణంలో శనివారం రేషన్ షాపులు బంద్ ఉన్నాయి. లబ్ధిదారులు షాపుల చుట్టూ తిరిగి వెళ్తున్నారు. రేషన్ డీలర్లపై పర్యవేక్షణ చేయవలసిన సివిల్ సప్లై అధికారులు పట్టించుకోవడం లేదనీ లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ప్రతినెల లబ్ధిదారులకు బియ్యం సక్రమంగా అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రేషన్ కార్డు లబ్ధిదారులు కోరుతున్నారు.

ఆర్టీసీ డిపోలో సంబరం

మహబూబ్‌నగర్ డెస్క్ : రాఖీ పౌర్ణమి పండుగ పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ డిపో నుంచి ప్రతి రూట్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఇట్టి ప్రత్యేక బస్సులలో ఎలాంటి అదనపు చార్జి వసూలు చేయలేదు. కేవలం ప్రస్తుతం అమల్లో ఉన్న మామూలు చార్జి మాత్రమే వసూలు చేశారు. రాఖీ పండుగ సందర్భంగా నాగర్‌కర్నూల్ డిపోకు రూ.16లక్షల టార్గెట్‌ను ఇచ్చారు. ఈ టార్గెట్‌ను సిబ్బంది సానుకూలంగా స్పందించి రూ.19.71లక్షల టార్గెట్‌ను రీచ్ చేసినందుకు డిపోలో శనివారం మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు.

విద్యార్థులతో నాణ్యమైన విద్యను బోధించాలి

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్ :

విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తూ తోటి ఉపాధ్యాయులతో కలిసి ఉన్నత ప్రమాణాల తో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలనీ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మంతటి నారాయణ శనివారం అన్నారు. కష్టానికి తగిన ఫలితం దక్కిందని, ప్రభుత్వ పాఠశాల లను పరిరక్షించుకోవాలని గుర్తించి ఆ స్థాయిలో పనిచేయడం వలననే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలచే దాదాపు 30అవార్డులను పొందానని ఆయన తెలి పారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అంకితభావంతో పనిచేస్తూ సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తూ తోటి ఉపాధ్యాయులను సక్రమంగా పని చేయిస్తూ ప్రభుత్వ పాఠశాలలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడానికి ఎనలేని కృషి చేశాననీ తెలిపారు. పాఠశాలలో పనిచేసిన ప్రత్యేకతను చాటుకుంటూ 2017లో జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నాననీ, అమ్రాబాద్ మండలం మన్ననూరులో దళిత కుటుంబంలో జన్మించి 1988 సెప్టెంబర్ 1న పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేపనీ తెలిపారు. గ్రామంలోని యువకులు రిటైర్డ్ ఉద్యోగుల చే కమిటీలు వేసి దాతల సహకారంతో విద్యార్థులకు, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా వివిధ రకాలైన క్రీడా సామాగ్రి జారుడు బల్ల, వీల్ చైర్స్, తూకం బల్ల, బోధనోపకరణాలు సమకూర్చాను. పారిశుద్ధ్యం పనులకు అధిక ప్రాధాన్యమిస్తూ మరుగు దొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయించి, మంచి నీటి కొరకు మినీ వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశానన్నారు. పలకపల్లి పాఠశాలలో సుమారు 700 మొక్కలను నాటించాననీ, ఇప్పుడవి పెరిగి పెద్దవై విద్యార్థులకు చక్కటి ప్రాణవాయును అందిస్తూ, చల్లని నీడని అందిస్తున్నాయన్నారు. ప్రతిభ ఉంటే ఎందులోనైనా రాణించవచ్చన్న భావనను విద్యార్థులలో ఉపాధ్యాయులు పెంచాలన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల కంటే ముందు నైతిక విలువలు సమాజంలో ఆదర్శంగా జీవించే పద్ధతులు, వనరులు, ధైర్యం, చరిత్ర గురించి విద్యార్థులకు బోధించాలనీ, సమాజం లో ఉపాధ్యాయ పాత్ర ఎంతో గొప్పదని విషయం మనం మరవకూడదన్నారు. నేను ఏ పాఠశాలలో పనిచేసిన విద్యార్థులకు నోటు పుస్తకాలు, బెంచీలు, ఫ్యాన్లు, మధ్యాహ్నం భోజనానికి ప్లేట్లు, గ్లాసులు, టై బెల్టులు, గుర్తింపు కార్డులు, బూట్లు, కుర్చీలు హరితహారం లో మొక్కలను విరివిగా నటించానని తెలిపారు. పై అంశాలను గుర్తించి 2016లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఢిల్లీలో ఉప రాష్ట్రపతి చేతుల మీదగా అందుకున్నట్లు ఆయన తెలిపారు.



ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు సన్మానం



వెల్దండ : తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా ఎన్నికైన గోలి శ్రీనివాస్ రెడ్డిని మండల పరిధిలోని బైరపూర్ సర్పంచ్ దార్ల కుమార్, ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జైపాల్ నాయక్‌లు శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో శాలువాలు కప్పి సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
ఆదివారం | 3 సెప్టెంబర్ 2023 | www.navatelgana.com

విద్యార్థికి ఘన సన్మానం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పి.జీ మెడికల్ సీట్లు సాధించిన వైద్య విద్యార్థులను టిపిసిసి కార్యదర్శి డా.కురువ విజయకుమార్ సన్మానించారు. గద్వాల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసముంటున్న .దినేష్, మహేష్ లు పూర్తి చేసి ఈమధ్యనే నీట్ పీజీ మెడికల్ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా డా.కురువ విజయకుమార్ మాట్లాడుతూ పీజీ మెడికల్ సీట్లు సాధించిన వైద్య విద్యార్థులు ఈ నడిగడ్డ ప్రాంతంలో గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతుంది: ఎస్పీ కె. సృజన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ సిబ్బందికి పదోన్నతి ఉత్సాహం తో పాటు మరింత బాధ్యతను పెంచుతుంది అని ఎస్పీ కె. సృజన అన్నారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా 1999 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్స్ శ్రీధర్ , నాగరాజు, వెంకట స్వామి, తులసి రెడ్డి లు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన సంధర్భంగా శనివారం ఎస్పీ కె.సృజనని, ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికీ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి, బాధ్యత తో పని చేసి ప్రజల మన్ననలు పొందితే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని ఎస్పీ తెలిపారు.

సీఎం కేసీఆర్ పాలన కొండంత అండ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన ప్రజలకు కొండంత అండ అని గద్వాల ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి అన్నారు. గద్వాల మండల ంలోని రేకులపల్లి గ్రామంలో ఇంటింటికి కృష్ణన్న ప్రచారంలో భాగంగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ చాలామంది చాలా చెబుతారని ఆగం కావద్దని ప్రజలను కోరారు.గ్రామానికి నాన్న, సర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అభివృద్ధి కొరకు కృషి చేశారన్నారు. మరింత అభివృద్ధి కొరకు మరొక్కసారి నాన్నకి అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో పెన్షన్ రానివారు అధైర్య పడకండి మీకు ఒక రోజు ప్రత్యేకంగా దగ్గరుండి ఆటో పెట్టించి స్లాట్స్ బుక్ చేపిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్,సర్పంచ్ కే శివమ్మ, ఎంపీటీసీ వెంకటేశ్వరమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ పార్వతమ్మ, గద్వాల మండల సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు రమేష్ నాయుడు, హనుమంత్ రెడ్డి, మొగిలిన్న,ఆమన్న,రత్నం, బిసన్న, టి రాముడు, బుచ్చిరెడ్డి, మహేష్ బికేయంఆర్ యూత్ ఫోర్స్ సభ్యులు చక్రధర్ రెడ్డి, సాయి శ్యామ్ రెడ్డి, యూత్ సభ్యులు, పలు మండలల యూత్ అధ్యక్షులు వేణు, ప్రవీణ్, కళ బృందం సభ్యులు,వార్డు సభ్యులు,మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం అదనపు గదులు ప్రారంభం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ లో బీసీ కళాశాల బాలికల వసతి గృహం అదనపు గదులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వసతులతో హాస్టల్ అదనపు గదలను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న నా దృష్టికి తీసుకురావాలని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బి.యస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్ లు నరహరి శ్రీనివాసులు, కృష్ణ, నరహరి గౌడ్, మహేష్ , గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, చక్రధర్ రెడ్డి, భగీరథ వంశీ, రిజ్వాన్, కురుమన్న, అన్వర్, నాయకులు కార్యకర్తలు హాస్టల్ వార్డెన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా తుమ్మలపల్లి రవి నాయుడు

గట్టు : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గట్టు మండల పరిధిలోని తుమ్మనపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రవి నాయుడు ను నియమించారు ఈ సందర్భంగా నియామక పత్రాన్ని హైదరాబాదులోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కేకేసి చైర్మన్ కౌశల్ సమీర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నతుమ్మలపల్లి రవి నాయుడుఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు రాష్ట్ర చైర్మన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు బాధ్యతలను సక్రమంగా పని చేస్తానని అన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తానని అన్నారు...

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ స్టడీ సర్కిల్ ద్వారా ఉచితంగా డీఎస్సీ కోచింగ్ ను రాష్ట్రస్థాయి లో పేరుగాంచిన అధ్యాపకుల చేత కోచింగ్ ఇవ్వబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని గద్వాల నియోజకవర్గంలోని డీఎస్సీ అభ్యర్థులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అప్లికేషన్లు 03వ తేదీ వరకు తీసుకుంటారని తెలిపారు. సెప్టెంబర్ 3వ తేదీ సాయంకాలం ప్రెస్ నోట్ ద్వారా తరగతులు ఎప్పుడు ప్రారంభం అయ్యే విషయాన్ని తెలపడం జరుగుతుందన్నారు. ప్రతివారం గ్రాండ్ టెస్ట్ లు నిర్వహించదుతుందన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గద్వాల్ నందు ఉదయం 9:00 గంటలకు నుండి సాయంత్రం 5:00 గంటలకు అప్లికేషన్లు తీసుకోబదుతుందన్నారు. గద్వాల నియోజకవర్గ డీఎస్సీ అభ్యర్థులు సమయము తక్కువగా ఉన్నది కాబట్టి తొందరగా మీ అప్లికేషన్లు నమోదు నమోదు చేసుకోండి. నమోదు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదల నాయకుడు ఎవరన్నా ఉన్నారు అంటే మొదటిగా గుర్తుకొచ్చేది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విరుబాబు,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కౌన్సిలర్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను సందర్శించిన సివిల్ జడ్జి

నవతెలంగాణ- అలంపూర్



అలంపూర్ పట్టణంలోని జూనియర్ కళాశాలను శనివారం జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్ కుమార్ సందర్శించారు. ఆయన ప్రతి తరగతి గదిని కలియ తిరుగుతూ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కొరకు నిరంతరంగా కృషి చేయాలని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, భవిష్యత్ లో మంచి హెూదాలో ఉండాలని సూచించారు. అనంతరము ప్రతి విద్యార్థినీ, విద్యార్థులను మీరు భవిష్యత్తులో ఏమవుతారని తెలుసుకున్నారు. వీరి వెంట కళాశాల అధ్యాపకులు మదన్మోహన్, సృజన, సుధారాణి డి .రాజు, ఎన్. రాముడు, ఎం రాముడు, రఘువీర్ కుమార్, వెంకటరాణి, వేణుగోపాల్ , షేక్షావలి, రాఘవేంద్ర, శ్రీనివాసులు ఉన్నారు.

100శాతం ఓటర్ నమోదు : : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ఇంటింటికి తిరుగుతూ వంద శాతం ఓటరు నమోదు జరిపించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారము, ఆదివారం స్పెషల్ క్యాంపైన్ సందర్భంగా గద్వాల నియోజకవర్గం లో పోలింగ్ స్టేషన్ లను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవెల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ప్రతి నివాస ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ, ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని అన్నారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్ ల పరిధిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ బూత్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గద్వాల్ నియోజకవర్గం పరిధిలో తహసీల్దార్ తో కలిసి వేణు కాలనీ లో గల 215,216,303 ప్రభుత్వ బాలుర పాఠశాల లో గల పోలింగ్ కేంద్రాలను,, పిజే పి కాలనీ లో 252,253,257,258,259 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతెన్నులు పరిశీలించారు. బీ.ఎల్.ఓ లు, ఎన్నికల అధికారులు అందుబాటులో ఉన్నారా ?ఫార్మ్ 6 ఎన్ని వచ్చాయి, ఇంకా రావలసినవి ఎన్ని ఉన్నాయి ,అని ఆరా తీశారు. అన్ని నియోజకవర్గాల పరిధిలో హాజరును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లకు సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల సందర్భంగా ఎంతమంది పేర్లు నమోదు చేసుకున్నారు, వారిలో 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎంతమంది ఉన్నారు, వారి వద్ద నుండి సేకరించిన ధ్రువీకరణ పత్రాలు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మృతి చెందిన వారి మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుండి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. వివిధ కారణాల వల్ల ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మారినట్లైతే, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలియజేయాలని, తద్వారా వారు పోలింగ్ సమయంలో గందరగోళానికి గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోగల్గుతారని అన్నారు. కాగా, ప్రత్యేక శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు. అదేవిదంగా గద్వాల్ మండలం వీరాపురం, జమ్మిచేడ్ గ్రామా ల పోలింగ్ స్టేషన్ లను అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ ఆక్మికంగా తనికి చేసి బి ఎల్ ఓ లకు తగు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట అధికారులు, తహసీల్దార్ నరేందర్, మునిసిపల్ సిబంది ,ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీఐటీయూ నిరసన

నవతెలంగాణ- ధరూరు



జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలోని శనివారం సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం దగ్గర చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏ వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము బిజెపి ప్రభుత్వ పాలనలో చేస్తున్నటువంటి అరాచక కార్యక్రమాలు అవినీతి కులము మొత్తము అంటూ బడా కంపెనీల కు వతస్తు పలుకుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దతించేవరకు సెప్టెంబర్ 1 నుండి 7 వరకు నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలుపుతామని ఆయన తెలిపారు అదే విధంగా గ్రామస్థాయి నుండి దేశం నలుమూలల అవినీతి పాలన పోషిస్తూ దళితులను ఎస్సీ బీసీ మైనార్టీ అభివృద్ధి చెందకుండగా అవినీతిని పొంచి పోషిస్తుంది కావున ఎటువంటి శక్తులను ఓడించడానికి అందరూ ఏకమై కార్మిక కార్యక్రమాల పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంలో నిరుద్యోగి ఉపాధి తదితర అంశాల పైన నీరుగారుస్తూ అందరూ దిక్కుతో స్థితిలో ఉన్నారు కావున కేంద్ర ప్రభుత్వానికి మెడలు వంచే విధంగా ప్రతి ఒక్కరూ నిరసనలో కార్యక్రమం పాల్గొనాలని ఆయన తెలిపారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏ వెంకటస్వామి అమలు నరసింహులు దేవదాసు పాంటన్న గోవిందు ముఖ్యన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థిని మార్చే వరకు పోరాటం కొనసాగిస్తాం

నవతెలంగాణ-అలంపూర్



బిఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర రావు విడుదల చేసిన బిఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాలో అలంపూర్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం అభ్యర్థిగా ప్రకటించారు. అబ్రహం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ శనివారం అలంపూర్ పట్టణంలో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు జోగులాంబ ఆలయం నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో నందు బిఆర్ఎస్ నాయకులు వెంకట్రామయ్య శెట్టి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అబ్రహం పై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నందువల్ల ఓటమి తప్పదని, పార్టీ నాయకత్వం అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ సుదర్శన్ గౌడ్, పుష్పలత, ఇంతియాజ్ ఆలీ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వెంకట్రామయ్య శెట్టి, సర్పంచ్ అయ్యస్వామి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయరాములు, తుమ్మల రవికుమార్, లక్ష్మీకాంత రెడ్డి, సింగల్ విండో చైర్మన్లు మోహన్ రెడ్డి, రాఘవరెడ్డి, డాక్టర్ రాజన్న, విక్రమ్ సేనా రెడ్డి, మాజీ ఎంపిటిసి సదానందమూర్తి, ధర్మరాజు, పెద్దారెడ్డి పాల్గొన్నారు.

104 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గత 15 సంవత్సరాలుగా ఎలాంటి భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో ప్రజలకు సేవలు అందిస్తున్న 104 ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)అధ్యక్షులు బీచుపల్లి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో బీచుపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 104 ఉద్యోగులు 2008 సంవత్సరం నుండి %ఙబాజ% ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు రోస్టర్ పాయింట్ పద్ధతిలో జీవో నెంబర్ 1636, మెమో నెంబరు 20639ల ప్రకారం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు మరియు సెక్యూరిటీ గార్డులు దాదాపు 1350 మంది విధులు నిర్వహిస్తున్నారని, గత 15 సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో ప్రజలకుసేవలు అందిస్తున్నామని మమ్మల్ని ప్రభుత్వము తక్షణమే రెగ్యులర్ చేయాలని కోరారు. 2021 సంవత్సరం అక్టోబర్ నుండి 104 వాహనాలను ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని ఆ సందర్భంగా 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఉద్యోగులను %గ్రాఎజ,జఎజ%, లు ఏరియా హాస్పిటల్ లో టీ.హబ్ సెంటర్లలో రీ - డిప్లై చేసిందని తెలిపారు. ఉద్యోగులు కరోనా సమయంలో కూడా మూడు వేవ్ ల లో ప్రజలకు పూర్తిగా సేవలందించా మని రెగ్యులరైజేషన్ కు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయడం లేదని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం ఉద్యోగులకు స్లాబుల పద్ధతిన వేతనాలు చెల్లించడం వలన తీవ్రంగా నష్టపోతున్నామని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. %జక్ష్మీఖ% జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి 104 ఉద్యోగుల ధర్నాకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో 104 ఉద్యోగులు చందు, శ్రీహరి, శివకుమార్, బాలరాజు, మణికంఠ, అతిక్ అహ్మద్, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

సీడు పత్తి వద్దు - ఆర్గానిక్ పంటలే ముద్దు

మల్దకల్: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో స్పీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏసీఈ జపాన్" వారి సౌజన్యంతో బిజ్వారం,దాసరిపల్లి మేకల సోంపల్లి గ్రామాలకు చెందిన,పత్తి పోలాలను సాగచేస్తున్నటువంటి 45 మంది రైతులను నాగర్ దొడ్డి గ్రామం మల్దకల్ మండలంనకు రైతులను ఎక్స్పోజర్ విజిట్ ఆర్గానిక్ కాటన్ పొలాలను క్షేత్ర సందర్శనకు స్పీడ్ సంస్థ అధ్యక్షులు వారు 45 మంది రైతులను తీసుకుని వెళ్లారు.రిసోర్స్ పర్సన్ అగ్రికల్చర్ ఎక్స్పర్ట్ డాక్టర్ నర్సింహులు,రైతులతో మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతంలో రైతులు సీడ్ పత్తి పంటలను పండించడం మానుకోవాలి.వాటి స్థానంలో ఆర్గానిక్ కాటన్ మరియు వాణిజ్య పంటలను పండించుకోవాలి. సీడు పత్తులు పండిచవద్దు - ఆర్గానిక్ కాటన్ పంటలు పండించండి.అధిక లాభాలు పొందండి తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు ఉంటాయని రిసోర్స్ పర్సన్ డాక్టర్ నర్సింహులు తెలియజేశారు.అనంతరం నాగర్ దొడ్డి గ్రామంలో ఆర్గానిక్ కాటన్ సాగుచేస్తున్నటువంటి రైతులు కుర్వ గోపాల్,కుర్వ హనుమంతు,పరుష రాముడు వారు సాగుచేస్తున్నటువంటి ఆర్గానిక్ కాటన్ పత్తి పొలాలను చూశారు.

ఎన్.హెచ్.ఎం స్కీమ్ ఉద్యోగుల నిరసన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్.హెచ్.ఎం.స్కీంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ అల్ క్యాడర్స్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు డిమాండ్ చేశారు.నేషనల్ హెల్త్ స్కీమ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందర్ని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తు అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా %ాక్మీఖజ% జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగులు వివిధ హెల్త్ డిపార్ట్మెంట్ లో వెట్టిచాకిరీ చేస్తున్నారని ఎన్నో ఏళ్లుగా పని చేసిన ఉద్యోగం భద్రత లేదని, జీతాలు పెరగడం లేదని విమర్శించారు సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్నికల హామీని అమలు చేయాలిని గుర్తు చేశారు.నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరిని శ్రమదోపిడికి గురిచేయడం బాధాకరమన్నారు వీరందరినీ బేషరతుగా ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ శనివారం రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో భాగంగా గద్వాల లో నిర్వహించారు. కార్యక్రమంలో పరుశరామ్, శివ, నాగార్జున, సోనియా, ప్రమోద, హరిప్రసాద్, సుందర్ రాజు గోపాల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల గ్రామంలో పెరుగుతున్న డెంగు జ్వరాలు

నవ తెలంగాణ - గట్టు

రోజురోజుకు గ్రామాలలోని డెంగు మలేరియా టైఫాయిడ్ జ్వరాలతో బారిన పడుతున్నారు ఇది గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో చోటుచేసుకుంది ఈ గ్రామంలోని సుమారు 5000 పైగా జనాభా ఉన్న గ్రామం గట్టు మండలంలోని పెద్ద గ్రామం గ్రామంలోని రోజు రోజుకు డెంగు మలేరియా టైఫాయిడ్ జ్వరాలు తో బాధపడుతూ ప్రవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు గత పది రోజుల నుంచి గ్రామంలోని ప్రజలు జరాలతో బాధపడుతున్నారు కనుక ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గ్రామం వైపు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఓటర్ల నమోదు చేర్పులు మార్పులు.

ఉండవెల్లి : స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పోలింగ్ స్టేషన్లో వారిగా ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు వంటి పనులు అధికారులు నిమగ్నమయ్యారు. శనివారం నాడు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో బిఎల్ వల్ల పర్యవేక్షణలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు. ఉండవెల్లి మండల పరిధిలోని 21 933 ఓటర్లు ఉన్నట్లు డిప్యూటీ తాసిల్దార్ జయంతి తెలిపారు ఆదివారం నాడు కూడా స్పెషల్ క్యాంపు ద్వారా ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు అది తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ స్థానిక పంచాయతీ కార్యదర్శులు బిఎల్వోలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గట్టు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గా బల్గెర ఏసన్న

గట్టు : మండలం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం గట్టు మండల కేంద్రంలో శనివారం నాడు నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటికి నిర్వహించారు సభాధ్యక్షులు జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ అధ్యక్షత చేపట్టిన ఈ నూతన కమిటీకి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి గూట విజయ్ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బి.శంకర్ మాదిగ,జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ హాజరయ్యారు.ఈ సమావేశంలో మాదిగ న్యాయవాదుల సంఘం విజయ్ కుమార్ఏమ్మార్పీఎస్ నాయకులుమిట్టదొడ్డి ఇస్సాక్ మాదిగఆయా గ్రామాల ఏమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే...

మల్దకల్: మండల కేంద్రంలోని వైయస్సార్ చౌక్ నందు ప్రజా యుద్ధానికి తెలంగాణ ప్రజానీకం సిద్ధంగా ఉందని బిజెపి, బిఆర్ఎస్ పార్టీ లకు తెలిసేలా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు గద్వాల నియోజకవర్గంమల్దకల్ కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా నందు ఏర్పాటు చేసిన తిరగబడుదాం - తరిమికొడదాం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ హాజరై పోస్ట్ కార్డు ఉద్యమాని ప్రజలతో కలిసి ప్రారంభించారు కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డీ, అమరావయి కృష్ణ రెడ్డీ, పెద్దపల్లి అల్వాలా రాజశేఖర్ రెడ్డీ,గౌస్,మాబాషా,లత్తిపురంవెంకట్రాంరెడ్డి,తదితరుడ పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి నిధుల లెక్కల ఖర్చు సమాచారం ఇవ్వాలి

నవతెలంగణ- ధరూర్

ధరూర్ మండలంలోని మన్నాపురం గ్రామ పంచాయతీ అభివృద్ధి పై సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం నివేదిక సమాచారం ఇవ్వాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నాయకులు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు. ధరూర్ మండలంలోని మన్నాపురం గ్రామపంచాయతీ అభివృద్ధిపై సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి చేసిన పనులు వివరాలను 2014 నుండి 2023 వరకు జరిగిన సీసీ రోడ్ల నిర్మాణం, మరుగు దొడ్లు, ఇంకుడు గుంతలు, వివిధ గ్రామ అభివృద్ధి నిధులు తదితర ఖర్చుల లెక్కలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట నాయకులు రాముడు, స్వామి, దరెప్ప తదితరులు పాల్గొన్నారు.

గట్టు యుగంధర్ కి ఘన సన్మానం.

నవతెలంగాణ- గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా కోర్టులో సీనియర్ సివిల్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన గట్టు గ్రామానికి చెందిన యు యుగేందర్ ను గట్టు గ్రామస్తులు ఆయనకు ఘనంగా పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్స్ సభ్యులు సత్యనారాయణ, సీనియర్ సిటిజన్ యూసీ గోవిందప్ప, యు శ్రీనాథ్, కె చంద్రశేఖర్, టీ నాగరాజు, టీ.గోపి, లింగయ్య, నర్సింహులు బోయ ఎరుకల తిమ్మప్ప, ఎమ్ నాగరాజు, కిష్టప్ప, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ- గట్టు

గద్వాల పట్టణంలోని జెడ్పి చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో గట్టు మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు... వీరిని కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తదితరులు ఉన్నారు...

సరస్వతి హై స్కూల్ లో స్టూడెంట్ కౌన్సిల్

నవతెలంగాణ -ఇటిక్యాల

మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా సరస్వతి హై స్కూల్ లో ఎలక్షన్ స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో స్కూల్ పీపుల్ లీడర్, కల్చరల్ సెక్రెటరీ , స్పోర్ట్స్ సెక్రటరీ, లీడర్లను విద్యార్థులు ఓటు వేసి ఎన్నుకున్నారు. ఎన్నికలకు ముందు అభ్యర్థులు క్యాంపెనింగ్ నిర్వహించారు , ఒక ప్రెస్ మీట్ ద్వారా అభ్యర్థులు తమ యొక్క మేనిఫెస్టోని పిల్లల ముందు తెలియజేశారు.... ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... పాఠశాలలో ఎన్నికలను సాధారణ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా బ్యాలెట్ బాక్సులు ,బ్యాలెట్ పత్రాలను ఉపయోగించి ఎన్నికల నిర్వహించడం జరిగింది. విద్యార్థులు బ్యాలెట్ పత్రాలపై వేలిముద్రవేసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు ఇలాంటి కార్యక్రమం వలన ఎన్నికలపై అవగాహన అలాగే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను వెలికి తీయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు ,వైస్ ప్రిన్సిపాల్ నందిని ,ప్రధానోపాధ్యాయులు మధులిక ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరుకుందు తండ్రి పార్థివ దేహానికి నివాళి

నవతెలంగాణ- ధరూర్



గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల కేంద్రం చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుంద తండ్రి గారు కొద్ది రోజులు గా అనారోగ్యంతో బాధపడుతున్న నిన్న రాత్రి మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, జెడ్పిటిసి రాజశేఖర్ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు,గోపి నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఉచిత ఇన్సూరెన్స్ ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ- గట్టు

మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల సర్పంచ్ సిద్ది రామప్ప ఆధ్వర్యంలో ఉచిత ఇన్సూరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సిద్ది రామప్ప రైతు వేదిక దగ్గర ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఐదు లక్షల ఉచిత ఇన్సూరెన్స్ ను చేయించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు మరియు గ్రామ యువకులు గ్రామ పెద్దలు వివిధ ప్రదమైనపదవి ప్రజాప్రతినిధులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ - గట్టు

గత నెల 27వ తేదీ నాడు గట్టు మండలం పరిధిలోని రాయపురం గ్రామ సమీపంలో అన్లోడింగ్ సిమెంటు లారీ ఇద్దరిరు రోడ్డు ప్రమాదం జరిగింది. అందులో 8 ఏళ్ల పిల్లవాడు గౌతమ్ మృతి చెందారు. మరొకరు వీరేష్ నాయక్ త్రీవమైన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెగా ఇండస్ట్రీస్ సంస్థ వారు వారి కుటుంబ సభ్యులకు 5 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయ్, ఎంపీటీసీ ఆనంద్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామ్ శెట్టి, మేస్త్రి తిమ్మప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహం



నవతెలంగాణ-నర్వ

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టై,బెల్ట్, ఐడి కార్డుల కోసమని బీఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లేష్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు కాస్త ప్రోత్సాహం అందిస్తే విద్యలో మరింత మెరుగ్గా రాణిస్తారనే సదుద్దేశ్యంతో దండు అయ్యప్పనీ అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించారన్నారు. ప్రభుత్వబడిలో చదివే నిరుపేద విద్యార్థులను ఈ రకంగా ప్రోత్సహించటం ఎంతో అభినంద నీయం అన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడుతూ ప్రస్తుత పోటీ యుగంలో విద్య ఎంతో ముఖ్యమన్నారు. కాబట్టి విద్యార్థులు కష్టపడి చదివి ఉపాధ్యాయులకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో విద్యకమిటి ఛైర్మెన్ అయ్యపురెడ్డి, బొజ్జన్న, శ్రీనివాసులు, శంకర్ పాల్గొన్నారు.

బీఎల్ఓలకు కిట్ల పంపిణీ



నవతెలంగాణ-కోస్గి

18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రత్యేక నమోదు కార్యక్రమంపై యువత ఆసక్తి చూపుతున్నదిని తహసిల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల పరిధిలోని 39 బూతులలో యువత 240 ఓటర్లుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. దీంతోపాటు బూత్ లెవెల్ ఆఫీసర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన కిట్లను పంపిణీ చేశామన్నారు. సెప్టెంబర్ 3న కూడా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం కొనసాగుతుందనిఅన్నారు. ఓటు హక్కు నమోదుతో సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకునేందుకు వీలుంటుందని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ సుభాష్, జూనియర్ అసిస్టెంట్ హనుమంతు, హర్షవర్ధన్‌రెడ్డి, బుగ్గేసాబ్, సిబ్బంది ఉన్నారు.

ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-మగనూర్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం మాగనూరు మండలాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం



పోలింగ్ స్టేషన్లలో జరుగుతుండగా కలెక్టర్ తనిఖీ చేశారు. వాడ్వట్ జడ్పీహెచ్ఎస్ మాగనూరులలో పోలింగ్ స్టేషన్ 102, 103, 104 తనిఖీ చేశారు. కొత్త ఓటర్ల నమోదు ఎన్ని అయ్యాయని ఇన్‌ఛార్జీ ఎమ్మార్వో అమీర్‌ను అడిగి తెలుసుకున్నారు. డబుల్ ఎంట్రీ ఉంటే ఓటర్ జాబితా పరిశీలించి ఇంటి సర్వేకు వెళ్లి తొలగించాలన్నారు. అనంతరం దాసరి దొడ్డి, మాగనూరు ఇసుక రీచ్‌ను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎన్ని ట్రాక్టర్లు ఆన్‌లైన్‌లో బుక్ చేసి తరలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రసీదులను పరిశీలించారు. కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ని తనిఖీ చేసి కాంపౌండ్ వాల్ పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీహెచ్‌సీని తనిఖీ చేసి ల్యాబ్ రూమ్, ఐసీఆర్ రూమ్ తనిఖీ చేశారు. పేషెంట్స్ గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య గురించి అందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు. ఇటీవల కాన్పులు తక్కువగా జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు పెంచేలా కృషి చేయాలని ఇన్చార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ శైలజకు



ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ తహసీల్దార్ అమీర్, ఆర్ఐ శ్రీశైలం, అధికారులు, సిబ్బంది, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

వార్తకు స్పందన : డబ్బా తొలగింపు



నారాయణపేట టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో గల వార్డ్ నెంబర్ 24 బహార్ పేటలో పురాతనమైన పాడుబడిన ఇంటి పక్కన ఉన్న డబ్బాను మున్సిపల్ సిబ్బంది శనివారము తొలగించారు. పురాతనమైన డబ్బా విష సర్పాలకు అడ్డగా ఏర్పడడంతో నవ తెలంగాణ పేపర్లో ప్రచురితమైన సందర్భముగా ప్రజల కోరిక మేరకు మున్సిపల్ సిబ్బంది కమిషనర్ ఆదేశాలతో శనివారం పురాతనమైన డబ్బాను తొలగించారు. డబ్బాను తొలగించడంతో వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ కు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఛైర్మన్‌కు ఘన నివాళులు



నారాయణపేట టౌన్ : మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గడ్డం సాయిబన్న వర్ధంతి శనివారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో సత్యనారాయణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి అవరణ లో అల్పాహార వితరణ గావించారు. మరియు బహార్ పేట్ యూత్ ఆధ్వర్యంలో గడ్డం సాయిబన్న ఘాట్ దగ్గర నివాళుర్పించారు. కార్యక్రమం లో కుటుంబ సభ్యులు సౌమ్య,గడ్డం వినోద్ బహార్పేట్ నాయకులు దొడ్డి కార్తీక్,గబ్బర్ రాజు, ఆకుల నాగేందర్ మేస్త్రి ,ఉషాన్న మేస్త్రి, అంజి జెట్టి,శ్రీను మేస్త్రి,ఆకుల భగవాన్,బొర్రా బస్సప్ప,దండు సాయిబన్న ఆకుల గోపి, గళ ముత్తు, పల్లేగేరి రాజు బాహర్ పేట్ యువకులు పాల్గొన్నారు.

పాఠశాలకు జిల్లా రిసోర్స్ పర్సన్లు



మాగనూరు : మండలంలో శనివారం బైరంపల్లి ప్రాథమిక పాఠశాల ను జిల్లా రిసోర్స్ పర్సన్లు నరేందర్ మరియు లక్ష్మణులు సందర్శించారు. వెలుగు అభ్యాస మిత్ర కొనసాగుతున్న తీరుతెన్నుల గురించి వివరాలు తెలుసుకొని తగు సలహాలు సూచనలు అందజేశారు. జాలి ఫోనిక్స్ విధానాన్ని వెంటనే ప్రారంభించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్.రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి



మరికల్ : మరికల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తా దగ్గర శనివారము దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ వర్ధంతి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . నారాయణపేట జిల్లా ఓబీసీ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి వీరన్న రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, 14వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు . వారు మాట్లాడుతూ పేదల గుండె చప్పుడు, సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను చూసి, చలించి ఆ పై తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన మరుపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి కొన్ని కొన్ని ఆడారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగొంది వీరన్న , నారాయణపేట జిల్లా ఓబీసీ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, వార్డ్ మెంబర్ శారద మల్లేష్, పెంటమిది సత్యన్న, సాకలి వీరన్న, గొల్ల రాజు, బొంత మొగులయ్య, జంగిడి రవి, జంగిడి ఆంజనేయులు, పి. శ్రీనివాసులు, అజ్జకొల్లు సాయప్ప, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి జల్ది బిందె మహోత్సవం



మాగనూర్ : మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జల్ది బిందె మహోత్సవము డక్కీ తాళ్లతో భజన చేసుకుంటూ భక్తిశ్రద్ధలతో శనివారం రోజు వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రావణమాసంను పురస్కరించుకొని శ్రావణమాసంలో మూడవ శనివారం నరసింహస్వామి వారి విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా ముడుమల్ గ్రామం సమీపంలోని కృష్ణానదికి తీసుకువెళ్లి అక్కడ నాది నీటితో దేవుడు విగ్రహాలను కడిగి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుంచి మళ్లీ తిరిగి ఆలయానికి స్వామివారి విగ్రహాలను తీసుకొని వస్తారు. అనంతరం ఆలయంలో విగ్రహాలను నిలిపి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా జల్ది బిందె వెంబడి ముడుమల గ్రామం నుండి మాగనూరు వరకు భక్తులు నడుచుకుంటూ స్వామివారి ఆలయానికి వచ్చ నది నుంచి తెచ్చినటువంటి పవిత్రమైన నీరును ఆలయ ప్రాంగణానికి తీసుకొస్తారు. అనంతరం ఆలయంలో విగ్రహాలను నిలిపి మళ్లీ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన ప్రసాదం భక్తులు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు ప్రజా ప్రతినిధులు స్వామి వార భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ అన్ని జిల్లాల ఎస్పీలకు సైబర్ నేరాలు, మెగా లోక్ అదాలత్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ జిల్లాల పరిధిలో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడకుండా అప్రమత్తం చేయాలన్నారు. సాంకేతికపరంగా ప్రతి ఒక్కరు ఆహ్వాన కలిగి ఉండే విధంగా చూడాలని, ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడిన వాళ్లకు వెంటనే కేసు నమోదు చేసి అమౌంట్ రికవరీ చేయాలని సూచించారు. సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఇప్పటి నుంచి విస్తృతంగా అవగాహన కల్పించి వారికి రాజీ కుదుర్చుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో లాస్ట్ మూడేండ్లలో మొత్తం 71కేసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, అవి అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నాయన్నారు. నలుగురు సైబర్ నేరగాలని పట్టుకుని జైలుకు పంపించామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు సైబర్ వారియర్స్‌కి ప్రత్యేక శిక్షణ ఇప్పించామన్నారు. జిల్లా 104 స్కూళ్లలో ఇద్దరు విద్యార్థులు, ఒక్క ఉపాధ్యాయుని చొప్పున సైబర్



అంబాసిడర్స్‌ని ఏర్పాటుచేసి స్కూళ్లు, కాలేజీలు, గ్రామాలలో ప్రజలకు షీ టీం, కళాబృందాలు, లోకల్ పోలీసులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేషనల్ లోకల్ అధాలత్‌లో పోలీస్ స్టేషన్ వారీగా రాజీ కుదుర్చుకునే కేసులను, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఈ పెట్టీ కేసులను ఎక్కువగా పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీఎస్ఐ సునీత, జిల్లాలోని స్టేషన్ రైటర్లు, టెక్ టీమ్ సైబర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలి

- విద్యార్థి సంఘ నాయకుల డిమాండ్

నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

విద్యార్థుల సంఖ్యకు తగ్గ ఆర్టీసీ బస్సులను నడిపించాలని శనివారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని కానుకుర్తి, మల్రెడ్డిపల్లి క్రాస్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు రాజు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రతిరోజు వివిధ గ్రామాల నుంచి వందలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసించడానికి జిల్లా కేంద్రానికి వస్తుంటారు.కానీ వాళ్లకు సమయానికి ఆర్టీసీ బస్సులు గ్రామాలకు రాకపోవడంతో విద్యార్థులు టైం కు పాఠశాలలకు కళాశాలలకు చేరుకోలేకపోతున్న పరిస్థితి ఉన్నది.



దామరగిద్ద మండలంలోనీ మల్ రెడ్డి పల్లి గ్రామానికి గతంలో విద్యార్థులు అనేక పోరాటాలు నిర్వహించి ఆ గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యాన్ని కల్పించుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పుడు ఆ బస్సు విద్యార్థులకు టైం కు రానటువంటి పరిస్థితి ఉన్నది. గతంలో ఏ రకంగా అయితే ఆ గ్రామానికి బస్సు కొనసాగిందో అదే విధంగా పునరావృతం చేసి టైం కు విద్యార్థులకు అనుకూలంగా నడపాలని, మండల కేంద్రంలోనీ ఇట్లాపూర్, గత్ప, ఉల్లిగుండం, మొగుల్మడ్క, అనాసాగర్, నర్సాపూర్, లోకుర్తి, ఈ గ్రామాలన్నీ జిల్లా కేంద్రానికి దాదాపు 15 నుంచి 35 కిలోమీటర్ల దూరంలో ఉంటున్న పరిస్థితి. ఈ గ్రామాలకి విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా టైం కు బస్సులు నడవకపోవడంతో చాలామంది పేరెంట్స్ ఆడపిల్లలని చదువులు బంద్ చేసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాబట్టి అధికారులు స్పందించి ప్రతి గ్రామానికి విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ఆర్టిసి బస్సులను నడిపించాలని అన్నారు.ఆర్టీసీ డి ఎం ఫోన్ ద్వారా స్పందించి రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.

పడిపోయిన గది సీలింగ్

నవతెలంగాణ-మాగనూర్

మాగనూరు మండల పరిధిలోని మందిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షంకే మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని ఒక గది సీలింగ్ పడిపోయింది. రాత్రివేళ కాబట్టి విద్యార్థులకు పెను ప్రమాదం తప్పిందని, అదే పగలు పూట వర్షం పడితే విద్యార్థులకు ప్రమాదం జరిగేదని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు దాదాపు 225మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 8 తరగతిలకు గాను నాలుగు గదులు మాత్రమే





ఉండటం అందులో ఒక గదిని అంగన్వాడి సెంటర్‌కు ఇవ్వటం వలన విద్యార్థులు కూర్చునేందుకు కూడా ఇబ్బంది పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్వాడి సెంటర్‌ను అక్కడి నుంచి తరలించి, పెచ్చులూడి పడుతున్న గదిని వెంటనే రిపేర్ చేయించుటకు పై అధికారులు చర్య తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆ గదికి సంబంధించిన సమాచారంను జూలైలో కురిసిన భారీ వర్షాల సమయంలోనే పై అధికారులకు తెలిపినా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు చొరవ తీసుకొని ఇట్టి గదిని మాడిఫై చేయగలరని విద్యార్థుల తల్లిదండ్రులు కోరడం జరిగింది.

ఓటు హక్కుపై అవగాహన

నవతెలంగాణ-మరికల్

మండల కేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మరికల్ తహసిల్దార్ సునీత ఆధ్వర్యంలో శనివారం ఓటు హక్కు విధానంపై అవగాహన కల్పించాలని తహసీల్దార్ సునీత తెలిపారు. మరికల్ మండల కేంద్రంలో మరికల్ గ్రామ పంచాయతీ, హనుమాన్ వాడ, ఆవరణ యందు ప్రజలకు సమావేశమై ఓటు హక్కు నమోదు ప్రక్రియపై వివరాల్లో విచారించారు. 18 సంవత్సరాల నిండిన వారు తప్పక ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులకు చుట్టుపక్కల, ప్రజలకు అవగాహన కల్పించాలని ఓటు హక్కు వినియోగించే వివరాలపై వెల్లడించారు. ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. ఓటు అనే ఆయుధాన్ని ఎలాంటి ప్రలోభాలకు తల వగకుండా ఓటు వేయాలని సూచించారు. అదేవిధంగా ఈవీఎం మిషన్ వీవీఎస్ ద్వారా కళాజాత



బృందం ద్వారా గ్రామాలలో అవగాహన నిర్వహిస్తున్నామని, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన సదస్సులో తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో కళాబృందం ఆర్ఐ దండు శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, కానిస్టేబుల్ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ రమేష్, బాలయ్య పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి

ఊట్కూర్ : ప్రత్యేక నమోదులో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకుని ఓటర్‌గా గుర్తింపు కార్డు పొందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం మండలం చిన్నపోర్ల, మల్లేపల్లి గ్రామాలలో ప్రత్యేక ఓటర్ గుర్తింపు కార్యక్రమంలో భాగంగా పోలింగ్ స్టేషన్‌లను తనిఖీ చేసి బీఎల్‌ఓలు నమోదు చేస్తున్న ఓటర్ జాబితా ఫారం-6, 7, 8 వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఎన్ని ఓట్లు నమోదు అయ్యాయాన్ని బీఎల్‌ఓలకు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ జాబితా ప్రకారం పూర్తి వివరాలు యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు స్వర్ణకారుల వినతి

కల్వకుర్తి : స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కార్పొరేట్ పెట్టుబడి దారుల ద్వారా నష్టపోతున్న స్వర్ణకారులను ఆదుకోవాలని, వృత్తి పని, ఉపాధి లేక ఆత్మహత్యలు పాల్పడుతున్న స్వర్ణకారుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్ గ్రేషియాగ్రేషియా ఇవ్వాలని కోరారు. ప్రతి కుటుంబానికి బీసీ బందు ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. నేత, గీత కార్మికులకు ఇస్తున్న విధంగా 55ఏళ్ల దాటిన స్వర్ణకారులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. పుస్తె మెట్టలు కార్పొరేట్ షాపులలో అమ్మకుండా స్వర్ణకారుల వద్ద కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. జీవో 272 ను రద్దుచేసి స్వర్ణకారులపై పోలీసుల వేధింపులను అడ్డుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ బాబు, అధ్యక్షులు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి శంకర్, శ్రీను కళ్యాణ్ విష్ణు, ఆచారి, మురళి, రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

వెల్దండ : రాబోయే ఎన్నికలలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీనీ దేశ ప్రధానిగా చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చివరి కోరిక కూడా రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే నన్నారు. ప్రతి కార్యకర్త నిబద్ధత పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోతీలాల్ నాయక్ , మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి , కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ల పల్లి శేఖర్, యువజన అధ్యక్షులు కడారి శ్రీనివాస్ యాదవ్, రమేష్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లారావ్, నాయకులు ఎర్ర శ్రీను , కొండల్ యాదవ్ , చంద్ర శేఖర్, శ్రీను నాయక్ , గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



ఉప్పునుంతల : మండలం జప్తి సదగోడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువకులు 20మంది పార్టీ విధివిధానాలు నచ్చక శనివారం గ్రామ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మండల అధ్యక్షుడు కట్టానంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. చేరిన వారిలో మాజీ వార్డ్ నెంబర్ బీమ్పాకుల సురేందర్, బీంపాకుల గోపాల్, అంకురి సాయిబాబు, ఎరుకలి తిరుప తయ్య, శ్రీకాంత్, మైబు, లక్ష్మయ్య మొగిలి, మొల్గర గణేష్, కె. రాకేష్‌లు ఉన్నారు.

బీసీలు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడాలి

కల్వకుర్తి : రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు 50శాతం టికెట్లు సాధించే విధంగా పోరాటం చేయడమే కాకుండా బీసీలు రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేశ్వరరావు అన్నారు. సెప్టెంబర్ 10న హైదరాబాదులో జరిగే బీసీ జన గర్జన బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రిక శనివారం సాయంత్రం కల్వకుర్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగానికి పైగా ఉన్న బీసీలను అన్ని పార్టీల నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీలు అందరూ సమానత్వం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు దుర్గయ్య గౌడ్, మహేష్ యాదవ్, రమేష్ చారి, సురేష్, గుండాల్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి : పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన పార్టీ నాయకుడు జంబులు మాతృమూర్తి నారమ్మ అనారోగ్యంతో ఈరోజు ఉదయం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నారమ్మ భౌతిక కాయం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. నారా మా మృతి ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మృతుడి కుటుంబ సభ్యులకు 7000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం..

మహబూబ్‌నగర్ డెస్క్ : మిగతా ప్రధాన రాజకీయ పార్టీలు అయినా బీసీలకు సామాజిక న్యాయం చేస్తూ అత్యధిక సీట్లు కేటాయించాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి ఆరోపణ. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో శనివారం రోజున బీసీ సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి పొలిటికల్ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీసీలకు జనాభా దామాషా ప్రకారం బీసీ కుల గణన జరగాలని అసెంబ్లీ తీర్మానం చేసి, అసెంబ్లీ స్థానాల్లో మాత్రం టికెట్ల కేటాయింపులో బీసీలకు సామాజిక న్యాయం జరపలేదని కేవలం 23 సీట్లు మాత్రమే ఇచ్చిందని మిగతా సామాజిక వర్గాలకు మాత్రమే అత్యధిక సీట్లు కేటాయించడంపై మండిపడ్డారు, మిగతా ప్రధాన రాజకీయ పార్టీలు అయినా బీసీల జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ స్థానాల్లో టికెట్లు కేటాయిస్తూ సామాజిక న్యాయం చేయాలని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్కర్నూల్ జిల్లా కన్వీనర్ డి. అరవింద్ చారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్, నిరంజన్ యాదవ్, సుధాకర్ గౌడ్, పబ్బతి శ్రీనివాసులు,శివ, శ్రీనివాసులు, రాజు, దివాకర్ గౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ఇటిక్యాల : ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని అలంపూర్ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం అబ్రహం అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి.ఎం అబ్రహం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి మండలంగా ఏర్పాటు చేసినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అరులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గంలో ఉంటూ నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న నన్ను మరొకసారి నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించడం పై ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలి శ్రీనివాసులు, కృష్ణ సాగర్, రాగన్న, రాముడు, జమ్మన్న, గిడ్డా రెడ్డి పాల్గొన్నారు.